# నిజం చెపుతాం

Nijam Cheputham   తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 18-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 114 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### రాజ్యసభలో బిఆర్ఎస్ నేతగా కెఆర్ సురేశ్ రెడ్డి

హైదరాబాద్,జూన్17(( నిజం చెపుతాం న్యూస్ )

రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా రాజ్యసభ సభ్యుడు, సీనియర్ నేత కేఆర్ సురేశ్‌రెడ్డిని ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. ప్రస్తుతం ఫ్లోర్‌లీడర్‌గా కే కేశవరావు కొనసాగుతుండగా.. ఆయన స్థానంలో కేఆర్ సురేశ్‌రెడ్డిని నియమిస్తున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.

### ఈసారి జగన్ వస్తే జనం ఛీ కొట్టడం ఖాయం 2

## బెంగాల్లో ఆగివున్న

# రైలును ఢీకొన్న గూడ్స్

- కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌కు తీవ్ర ప్రమాదం
- మూడు బోగీలు ధ్వంసం..15మంది మృతి
- సహాయక చర్యలకు ఆదేశించిన సిఎం మమతా, కేంద్రమంత్రి వైష్ణవి అశ్విన్

కోల్‌కతా,జూన్17 (( నిజం చెపుతాం న్యూస్ )

పశ్చిమ బెంగాల్లోని రంగపనీర్ స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనుక నుంచి వేగంగా వచ్చిన గూడ్స్ రైలు ఢీకొట్టింది. దీంతో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలు వెనుక మూడు బోగీలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులు మృతి చెందగా, 60 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సీల్దాకు వెళ్తున్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ సిలిగురి దాటిన తర్వాత రంగ్‌పనీర్ స్టేషన్ సమీపంలో ప్రమాదానికి గురైందని చెబుతున్నారు. ఈ ప్రమాదంలో రైలు వెనుక భాగంలో ఉన్న మూడు బోగీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో రెండు ప్రయాణీకుల బోగీలు, ఒక పార్శిల్ బోగీ దెబ్బతిన్నట్లు రైల్వేశాఖ నుంచి సమాచారం అందింది. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా, క్షతగాత్రులను ఆసుపత్రులకు తీసుకెళ్లారు. రెస్క్యూ టీమ్‌లు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో ఆ ప్రాంతంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై



సమాచారం తెలుసుకున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించి చీ వేదికగా ఓ పోస్ట్ చేశారు.

మిగతా 2వ పేజిలో..

### రైలు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటన
- మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పన సాయం ప్రకటన

2




## పోలవరంను సర్వనాశనం చేసిన జగన్

- రాజకీయాల్లో ఉండదగిన వ్యక్తి కాదు
- కలల ప్రాజెక్టును పూర్తిగా దెబ్బతీసారు
- వేలకోట్లు వృధా చేసిన నాటి పాలకుడు
- గట్టిగా కష్టపడితే మరో నాలుగేళ్లు పడుతుంది
- పోలవరంపై అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

పోలవరం,జూన్1( నిజం చెపుతాం న్యూస్ )

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు అనేక సంక్షోభాలను ఎదుర్కొందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం తాను పడిన కష్టాన్ని జగన్ బూడిదలో పోసిన పన్నీరు చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి ఆటంకాలు రాకూడదనే ఉద్దేశంతో తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేలా ఆనాడు కేంద్రాన్ని ఒప్పించాను. ప్రాజెక్టు మొదలు పెట్టిన దగ్గర నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురయ్యాయి. జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో చేర్చడంతో తెదేపా హయాంలోనే 72 శాతం ప్రాజెక్టును పూర్తి చేశాం.15 లక్షల క్యూసెక్కులు స్పిల్ వేపై డిశ్చార్జ్ అవుతాయని అన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతి వివరాలను జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. రాజకీయాల్లో ఉండదగని వ్యక్తి వచ్చి రాష్ట్రానికి శాపంగా మారారు. వైకాపా ప్రభుత్వం

మిగతా 2వ పేజిలో..

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

- నీరు నిలిచే ప్రాంతాల్లో సహాయక చర్యలు వేగవంతం చేయండి
- టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం

హైదరాబాద్,జూన్17( నిజం చెపుతాం న్యూస్ )



భారీ వర్షాల నేపథ్యంలో

మిగతా 2వ పేజిలో..

## ఖైరతాబాద్ వినాయకుడి ఎత్తు 70 అడుగులు

- 70 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా భారీగా నిర్మాణం
- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వెల్లడి

హైదరాబాద్,జూన్17( నిజం చెపుతాం న్యూస్ )

: వినాయక చవితి కోసం ఖైరతాబాద్‌లో నెలకొల్పే భారీ గణపతి విగ్రహం ఎత్తు ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. ఈ అత్యంత ఎత్తైన విగ్రహం తయారీ మొదలుపెట్టినప్పటి నుంచి ప్రతిష్ఠించి,




పూజలందుకొని నిమజ్జనం జరిగే వరకూ

## డిప్యూటి స్పీకర్ పదవిపై కన్నేసిన కాంగ్రెస్

### విపక్షాలకు ఇవ్వాల్సిందే అన్న డిమాండ్

న్యూఢిల్లీ,జూన్17( ( నిజం చెపుతాం న్యూస్ )

18వ లోక్‌సభ తొలి సమావేశాలు జూన్ 24 నుంచి ప్రారంభం కానున్న వేళ స్పీకర్ ఎన్నిక ఆసక్తి కానుంది. తొలిరోజు సభ్యుల ప్రమాణస్వీకారం, స్పీకర్ ఎన్నిక ఉంటుంది. అయితే, తాజా ఎన్నికలో 233 స్థానాల్లో గెలుపొందిన విపక్ష 'ఇండియా' కూటమి.. డిప్యూటీ స్పీకర్ పదవి కావాలని డిమాండు చేస్తోంది. అదేవిధంగా స్పీకర్ పదవిని తీసుకోవాలంటూ.. సంకీర్ణ ప్రభుత్వంలోని భాజపా మిత్రపక్షాలకు సూచిస్తోంది. ఇందుకు మద్దతు కూడా ఇస్తామని ప్రకటిస్తోంది. ఈ క్రమంలో ప్రతిపక్ష నేతను ఉప సభాపతిగా అంగీకరించకుంటే స్పీకర్ పదవికి ఎన్నిక నిర్వహించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ఓ కాంగ్రెస్ సీనియర్ నేత పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభలో బలం పెంచుకున్న విపక్ష పార్టీలు.. స్పీకర్ ఎన్నికపై కన్నేశాయి. తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వకుంటే.. స్పీకర్ ఎన్నిక నిర్వహించాలనే డిమాండును తెరమీదకు తెస్తున్నాయి. దీంతో దశాబ్దాలుగా ఏకాభిప్రాయంతోనే జరుగుతున్న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక సంప్రదాయానికి తెర పడుతుందా? అనే చర్చ మొదలైంది. ఒకవేళ అదే జరిగితే.. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా స్పీకర్ ఎన్నికకు శ్రీకారం చుట్టినట్లవుతుంది. స్వాతంత్ర్యానికి ముందు పార్లమెంటును సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీగా పేర్కొనేవారు. ఈ క్రమంలో 1925–1945 మధ్య కాలంలో ఆరుసార్లు స్పీకర్ల ఎన్నిక జరిగింది.




## పార్టీ మారుతున్నానంటూ దుష్ప్రచారం ఆపండి

మీ వ్యూస్ కోసం ఇంతగా అబద్దాలా: హరీష్ రావు

## రైతురుణమాఫీ కటాఫ్ డేట్‌గా 2023 డిసెంబర్ 9 ?



హైదరాబాద్,జూన్17(( నిజం చెపుతాం న్యూస్ )

రైతు రుణమాఫీపై కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు అవసరమైన ప్రణాళికలను వేగంగా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నిధుల సమీకరణకు చర్యలు ప్రారంభించగా.. తాజాగా కటాఫ్ చర్యలపైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు రుణాలు తీసుకున్న రైతులకు రూ. 2 లక్షల చొప్పున మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు విశ్వాసనీయంగా తెలిసింది. ఈ కటాఫ్ చర్య ప్రకారం రుణమాఫీకి దాదాపు రూ. 35వేల కోట్ల మేర నిధులు అవసరమవుతాయని కూడా అంచనాకు వచ్చినట్లు సమాచారం.

## రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు పటిష్ఠ చర్యలు

- స్కూలు పిల్లల బాక్‌ఉల తనిఖీకి నిర్ణయం
- నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య

హైదరాబాద్,జూన్17( నిజం చెపుతాం న్యూస్ )

: ఇటీవల డ్రగ్స్ తీసుకున్న మహిళలో మార్పు కనిపించిందని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు. కొన్ని నెలల కిందట డ్రగ్స్ తీసుకున్న మహిళకు పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని, తాజాగా నిర్వహించిన

మిగతా 2వ పేజిలో..

# రైలు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- **మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటన**
- **మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పన సాయం ప్రకటన**

కోల్‌కతా,జూన్17( నిజం చెపుతాం న్యూస్ ) : పశ్చిమ బెంగాల్‌లో సోమవారం ఉదయాన్నే ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు రైళ్లు ఢీ కొన్న ఘటనలో మృతుల సంఖ్య 15కి చేరింది. దాదాపు 60 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'డార్జిలింగ్‌లో జరిగిన రైలు ప్రమాదంలో పలువురు మరణించిన వార్త బాధ కలిగించింది.మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని రాష్ట్రపతి ఎక్స్‌లో పేర్కొన్నారు. రైలు ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ సైతం విచారం వ్యక్తం చేశారు. 'బెంగాల్‌లో జరిగిన రైలు ప్రమాదం బాధాకరం. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి' అని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి 2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గాయపడిన వారికి రూ.50వేలు ఇస్తామని పీఎంఓ తెలిపింది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సెల్దాకు బయల్దేరిన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును న్యూజల్‌పాయ్ గుడి జంక్షన్ సమీపంలోని రంగపాని స్టేషన్ వద్దకు రాగానే అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు బోగీలు చెల్లాచెదురయ్యాయి. పరిస్థితిని సీఎం మమతా బెనర్జీ సమీక్షించారు. బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కాగా.. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఇంకా పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

# పార్టీ మారుతున్నానంటూ దుష్ప్రచారం ఆపండి

**మీ వ్యూస్ కోసం ఇంతగా అబద్ధాలా: హరీష్ రావు**




హైదరాబాద్,జూన్17 (( నిజం చెపుతాం న్యూస్ ) : తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడిన ఆయన.. సంచనాల కోసం తనపై మీడియా, సోషల్ మీడియాలో, యూట్యూబ్ ఛానల్ లో ఏవేవో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ లోకి, బీజేపీలోకి వెళ్తున్నానని ఏదేదో ప్రచారం చేస్తున్నారు.. దయచేసి ఇలాంటి తంబ్ నెయిల్ పెట్టి మీ లైక్స్ , వ్యూస్ కోసం నాయకుడి క్రెడిబిలిటి దెబ్బతీయొద్దని సూచించారు. ఏదైనా ఉంటే తనను అడిగి రాయాలని సూచించారు. ఇలాంటివి మానుకోకపోతే వారిపై లీగల్ గా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. నిరుద్యోగ యువతి, యువకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యువత ఆందోళన చెందుతున్నారన్నారు. ఎన్నికల టైమ్ లో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రూప్స్ పోస్టులు పెంచాలని అడిగిన కాంగ్రెస్ .. ఇప్పుడు ప్రభుత్వంలో ఉండి ఎందుకు స్పందించడం లేదని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని నిలదీయాలని అభ్యర్థులు తమ వద్దకు వచ్చి కోరారని అన్నారు. గ్రూప్స్ పరీక్షలకు మధ్య వ్యవధి ఉండాలని అభ్యర్థులు కోరుతున్నారని తెలిపారు.

# పోలవరంను సర్వనాశనం చేసిన జగన్

➢ మొదటి పేజి తరువాయి

రాగానే రివర్స్ టెండరింగ్ చేపట్టారు. ఏజెన్సీతోపాటు సిబ్బందినీ మార్చారు. డయాఫ్రమ్ వాల్‌ను గత ప్రభుత్వం కాపాడుకోలేదు. పోలవరం విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశారు. ఈ ప్రాజెక్టుపై నేను వందసార్లు సమీక్షించా.. 30 సార్లు సందర్శించా. రూ.446 కోట్లతో మరమ్మతులు చేసినా బాగవుతుందనే పరిస్థితి లేదు. సమాంతరంగా డయాఫ్రమ్ వాల్ కడితే రూ.990 కోట్లు ఖర్చవుతుంది. గతంలో ప్రాజెక్టు నిర్మాణం కొనసాగి ఉంటే 2020 చివరినాటికి పూర్తయ్యేది. పోలవరం పూర్తికి నాలుగు సీజన్లు కావాలని అధికారులు చెబుతున్నారు. అన్నీ సవ్యంగా జరిగితేనే నాలుగేళ్లు పడుతుందని అధికారులు అంటున్నారని అన్నారు. ఎలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండకూడదో ఇదొక కేస్ స్టడీ. రూ.వేల కోట్ల ప్రజాధనం వృథా అయ్యింది. అప్పుడే ప్రాజెక్టు చేపడితే తక్కువ ఖర్చుతో పూర్తయ్యేది. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగింది. నష్టం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీని మార్చవద్దని కేంద్రం రాష్ట్రానికి చెప్పింది. అలా మార్చితే ప్రాజెక్టుకు జవాబుదారీ తనం ఉండదని చెప్పారు. ఏజెన్సీలను మార్చడమే ప్రాజెక్టు ఆలస్యానికి కారణం. దీనికి బాధ్యత ఎవరు తీసుకుంటారు?. ప్రజలనే కాదు, మీడియాను, ప్రతిపక్ష నేతగా నన్ను కూడా ఇక్కడికి రానీయలేదు. ప్రస్తుతం ప్రాజెక్టు అంతా క్లిష్టంగా మారిపోయింది. ఈ చిక్కుముడులు అన్నీ విప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రాజెక్టు ద్వారా నదులు అనుసంధానం చేసి రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకు నీరు ఇవ్వాలని కలలు కన్నా. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి చెందిన ప్రాజెక్టు ఇదని చంద్రబాబు అన్నారు. ఇక డ్యామ్ ఎత్తు 45.72 మీటర్ల డ్యాం ఎత్తు ఉంటే 194 టీఎంసీల నీరు నిల్వ ఉంటుందని, ఆ ఎత్తును తగ్గించడానికి ప్రయత్నించారని చంద్రబాబు అన్నారు. స్పిల్ వే ద్వారా 50 లక్షల క్యూసెక్కుల నీరు వెళ్లేలా డిజైన్ చేశామని, చైనాలో త్రీ గార్జియస్ ప్రాజెక్టు ద్వారా మాత్రమే అంత ఎక్కువ వాటర్ డిశ్చార్జి అవుతోందని పేర్కొన్నారు.రాజకీయాల్లో ఉండ తగని వ్యక్తి రాజకీయాల్లోకి వస్తే ఇలాగే జరుగుతుందని మాజీ సీఎం జగన్‌పై సీఎం చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. 'ఆయన రావడం తప్పు కాదు. క్షమించరాని నేరం. అప్పటి నా కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారు. వైసీపీ ప్రభుత్వం రావడమే రివర్స్ టెండరింగ్ అన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు రోజుల్లోనే కాంట్రాక్టు ఏజెన్సీని మార్చేశారు. 2020 వరదల్లో డయాఫ్రం వాల్ 35 శాతం పాడయ్యింది. రూ.480 కోట్లతో అత్యవసరంగా నిర్మిస్తే దానిని అలా చేశారు' అని వివరించారు.పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని సీఎం చంద్రబాబు వివరించారు.

# నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్

- **వారికిచ్చిన హామీలను అమలు చేయాలి**
- **బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ డిమాండ్**

హైదరాబాద్,జూన్17( నిజం చెపుతాం న్యూస్ )

కాంగ్రెస్ మోసం చేసిందని నిరుద్యోగ యువత ఆందోళన చేస్తోందని, యువతను రెచ్చగొట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బేషజాలకు వెళ్లకుండా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సూచించారు. గ్రూప్ 1లో వన్ ఈస్ట్ హండ్రెడ్ చొప్పున మెయిన్స్‌కు అవకాశం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక ఆ మాట ఎందుకు తప్పారని ప్రశ్నించారు. గ్రూప్ టూకు మరో 2 వేలు, గ్రూప్ త్రీకి మరో 3 వేల ఉద్యోగాలు జోడించి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షకు.. పరీక్షకు మధ్య కనీసం రెండు నెలల వ్యవధి ఉండాలని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా జాబ్ క్యాలండర్ ఎందుకు ఇవ్వలేదని హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ఏమైందని నిలదీశారు. డీఎస్సీని11వేలకే ఎందుకు పరిమితం చేశారన్నారు. వచ్చే ఆరు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ పూర్తి చేయాలని, కోదండరామ్ కూడా పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కోదండరామ్ భాధ్యత తీసుకుని గౌరవం నిలుపుకోవాలని, విద్యార్థుల పక్షాన ప్రజా పోరాటానికి శ్రీకారం చుడతామని హరీష్ రావు పేర్కొన్నారు. నిరుద్యోగ యువతి, యువకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

# బెంగాల్లో ఆగివున్న రైలును ఢీకొన్న గూడ్స్

➢ మొదటి పేజి తరువాయి

డార్జిలింగ్ జిల్లాలోని ఫన్‌సిదేవా ప్రాంతంలో జరిగిన విషాద రైలు ప్రమాదం గురించి తెలుసుకుని షాక్ అయ్యానని తెలిపారు. కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ నేపథ్యంలో వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు రెస్క్యూ, రికవరీ, వైద్య సహాయం కోసం స్థలానికి చేరుకున్నాయని, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారని వెల్లడించారు. వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు ప్రారంభించినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. కాంచన్‌జంగా ఉన్న అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తే ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో తెలుస్తోంది . ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.రెండు రైళ్లు ఢీ కొట్టడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రూట్‌లో వెళ్లే పలు రైళ్లను అధికారులు దారి మళ్లించారు. మరికొన్నింటిని రద్దు చేశారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఎన్ఎఫ్ఆర్ జోన్‌లో దురదృష్టకర ప్రమాదం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. రైల్వే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

# ఖైరతాబాద్ వినాయకుడి ఎత్తు 70 అడుగులు

➢ మొదటి పేజి తరువాయి

ఏటా ఎంతో ప్రత్యేకత సంతరించుకుంటుంది. అంతటి ప్రాముఖ్యం ఉన్న ఖైరతాబాద్ గణేశుడి విగ్రహం తయారీ కోసం తొలుత కర్ర పూజ నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుంది. ఆ కర్రపూజను నేడు నిర్వాహకులు జరిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ 7న వినాయక చవితి పండుగ రానుంది. అప్పుడు ప్రతిష్ఠించబోయే భారీ గణనాథుడి విగ్రహ తయారీ పనులు ఇప్పటి నుంచే తయారు చేయడం మొదలుపెట్టారు. ఈ వినాయక విగ్రహం ఏర్పాటుకు నేడు కర్ర పూజ జరిగింది. ఈ కర్ర పూజ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. కర్రపూజ పూర్తయిన తర్వాత ఎమ్మెల్యే దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్‌లో పర్యావరణహిత విగ్రహం ఏర్పాటు చేస్తామని.. సంప్రదాయం ప్రకారం నేడు కర్రపూజ చేసి విగ్రహం తయారీని ప్రారంభించామని చెప్పారు. గతంలో కంటే మెరుగ్గా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన విషయాన్ని చెప్పారు. దాని ప్రకారం అన్ని విభాగాలను సిద్ధం చేస్తున్నామని.. రాబోయే రెండుమూడు రోజుల్లో ఉత్సవ కమిటీలతో సమావేశం జరుపుతామని దానం నాగేందర్ చెప్పారు. వచ్చిన ప్రతి భక్తుడికి ప్రసాదం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని దానం నాగేందర్ చెప్పారు.ఖైరతాబాద్ గణపతిని నెలకొల్పడం మొదలుపెట్టి.. ఈ ఏడాదితో 70 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈసారి 70 అడుగుల మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించాలని నిర్వహకులు నిర్ణయించినట్లు దానం చెప్పారు. గతేడాది ఇక్కడ ఖైరతాబాద్ వినాయకుడు 45 నుంచి 50 టన్నుల బరువుతో 63 అడుగుల ఎత్తులో నెలకొల్పిన సంగతి తెలిసిందే. ఇప్పుడు పూర్తి మట్టి విగ్రహంగా సరికొత్త రికార్డు సృష్టించనున్నాడు.

# రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు పటిష్ఠ చర్యలు

➢ మొదటి పేజి తరువాయి

టెస్టుల్లో ఆమెకు నెగిటివ్ వచ్చిందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ముఖ్యంగా స్కూల్స్, కాలేజీల్లో మత్తుపదార్థాల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం అయిన నేపథ్యంలో యాజమాన్యాలకు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య పలు సూచనలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా డ్రగ్స్ నిర్మూలనకు యాజమాన్యాలు సహకరించాలని సందీప్ శాండిల్య కోరారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల స్కూల్ బ్యాగులను 100శాతం తనిఖీ చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. బ్యాగుల్లో ఈ-సిగరెట్స్, గంజాయి, లిక్కర్ బాటిళ్లు ఉంటున్నాయని, అందుకే తప్పని సరిగా రోజూ వారి బ్యాగులు తనిఖీ చేయాలన్నారు. విద్యాసంస్థల్లో కొంతమంది సీనియర్లు జూనియర్లను డ్రగ్స్ కోసం ఉపయోగించుకుంటున్నారని, దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. యాంటి డ్రగ్ కమిటీలు పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. పాఠశాల యాజమాన్యాలు ఒక రిటైర్డ్ పోలీస్‌ను రిక్రూట్ చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర యువత భవిష్యత్తు దృష్ట్యా డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

➢ మొదటి పేజి తరువాయి

జీహెచ్ఎంసీ, పోలీస్, వాటర్‌వర్క్స్, విద్యుత్, డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఎవరూ నిర్లక్ష్యంగా ఉండకూడదని, అందరూ విధుల్లో ఉండాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ, పోలీస్, వాటర్‌వర్క్స్, విద్యుత్, డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఎవరూ నిర్లక్ష్యంగా ఉండకూడదని, అందరూ విధుల్లో ఉండాలని సూచించారు. తక్కువ సమయంలో ఒకేసారి భారీ వర్షాలు నమోదవుతున్నందున, 141 వాటర్ లాగింగ్ పాయింట్లలో ప్రత్యేక సిబ్బందిని ఉంచి నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ శ్రీనివాస్‌రెడ్డి, జోనల్ కమిషనర్లు, ఈవీడీఎం అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. చెట్లు పడిన ప్రాంతాల్లో వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు. సమస్య ఉన్న చోటును గుర్తించి అక్కడికి డీఆర్ఎఫ్ బృందాలు వెంటనే చేరుకొని సహాయక చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ స్తంభాలు, చెట్ల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మ్యాన్‌హోళ్ల వద్ద ప్రమాదం జరగకుండా చూసుకోవాలన్నారు.

# ఈసారి జగన్ వస్తే జనం ఛీ కొట్టడం ఖాయం

**మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి సంచలన కామెంట్స్**

నంద్యాల,జూన్17(( నిజం చెపుతాం న్యూస్ ) : మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. రుషి కొండ ప్యాలెస్సే జగన్‌కు రాజకీయ సమాధి అని ఆరోపణలు చేశారు.2019 ఎన్నికల్లో ఇటువంటి నాయకుడిని ఎన్నుకున్నామా అని జగన్‌ను జనం ఛీ కొడుతున్నారని మండిపడ్డారు. జగన్ మళ్లీ బయటకు వస్తా అంటున్నారని.. వస్తే జగన్‌పై జనం చెప్పులు, బూట్లు వేస్తారని ఎద్దేవా చేశారు. జగన్ తన గొయ్యి తానే తవ్వుకున్నారని విమర్శించారు.ప్రతి పేద కుటుంబం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ శ్రమిస్తారని కొనియాడారు. వలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు. నందికొట్కూరులో కొంతమంది వలంటీర్లకు ప్రభుత్వ పాఠశాలల్లో వంట చేసే ఉద్యోగాలు ఇస్తామని ఒక్కొక్కరి నుంచి లక్ష రూపాయలు వసూల్ చేశారని తెలిసిందన్నారు. ఇలాంటివి చంద్రబాబు అస్సలు సహించరని.. టీడీపీకి మచ్చ తెచ్చేలా ప్రవర్తిస్తే తోలు తీసి కుట్లు వేస్తానని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదిన వేడుకలు



రాజాపేట,జూన్17(నిజంచెపుతాం) త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని రాజాపేట మండలంలో ముస్లింలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్దంగా ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఉదయం నుండి కోలాహలం నెలకొంది.కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు అనంతరం బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు నగదు వస్త్ర దానం చేశారు.బక్రీద్ పర్వదినం సందర్భంగా రాజాపేట ఎస్సైసుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## కనకదుర్గా వార్షికోత్సవంలో పాల్గొన్న గొంగిడి సునీత



ఆలేరు జూన్ 17 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కనక దుర్గదేవి 9వ వార్షికోత్సవము సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సోమవారం నాడు కనక దుర్గదేవిని దర్శించుకొని సకాలంలో వర్షాలు కురుచి రైతులు ఆనందంగ ఉండాలని విద్యార్థులు మంచి చదువులు చదువు కొని ఉద్యోగలు వచ్చేలా కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.వారివెంట ఆలేరు మున్సిపల్ చెర్మన్ శంకరయ్య,కమిటీ అధ్యక్షుడు కొలుపుల హరినాథ్,మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్,కౌన్సిలర్ బేతి రాములు,మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్,మార్కెట్ డైరెక్టర్లు పత్తి వెంకటేష్,పాశికంటి శ్రీనివాస్,బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్,జూకంటి ఉప్పలయ్య,ఎండి.ఫయాజ్,కళ్యాణ్,టింకు,రాజు,భరత్ కుమార్,బన్నీ,పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## లేరు దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీర్ల ఐలయ్య



ఆలేరు జూన్ 17 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ కనక దుర్గామాత ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం నాడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసిన అనంతరం ఆలయ నిర్వాహకులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు జూన్ 17 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఈద్గా వద్ద బక్రీద్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ముస్లిం సోదరులను కలసి ఆలయ్ బలయ్ తీసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ బక్రీద్ పండుగలో ఆనందం శాంతి శ్రేయస్సును ఉండాలని కోరుకున్నారు.ప్రజల జీవితంలో ఎదురవుతున్న సమస్యలను తొలిగిపోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఏజాస్ మరియు ముస్లిం సోదరులు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు నిర్వహించిన కైసర్



సంస్థాన్ నారాయణపురం జూన్ 17 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో ఈరోజు స్థానిక ఈద్గా లో ముస్లీం సోదరులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు మండల స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ జగన్ హాజరై ముస్లీం సోదరుల కు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మహ్మద్ రజాక్,ఐఎన్టియుసి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్,ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ సేవాదల్ ఆర్గనైసింగ్ సెక్రెటరీ మహ్మద్ జానీ,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు ఖాలెక్ మహ్మద్ ఉస్మాన్, ఎజాస్,కరీం,కాసిం,అహ్మద్,సలీం,భువనగిరి ఫెరోజ్ భాయ్ ,ఆదిల్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.....

## బిఎల్ఆర్ సమక్షంలో బక్రీద్ వేడుకలు



మిర్యాలగూడ టౌన్ జూన్ 17(నిజం చెపుతాం) ఈరోజు బక్రీద్ పండుగ సందర్భంగా మిర్యాలగూడ చిన్న మస్జీద్ కమిటీ అధ్యక్షులు లిపాషా గారి ఆహ్వానం మేరకు మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ గారు వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## గిరిప్రదక్షిణలో పాల్గొననున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట,జూన్17 (నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా మంగళవారం ఉదయం 5 గంటల 30 నిమిషాలకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గిరి ప్రదక్షిణ చేయనున్నారు.గిరిప్రదక్షణలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులుకావలని కోరారు.శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం లో రేపు ఉదయం 5:30నిమిషాలకు గిరిప్రదక్షణలో ఆలేరు నియోజకవర్గ తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే అయిలయ్య తెలిపారు.

## నారసింహుడి సేవలో ఎంపీ బలరాం నాయక్

యాదగిరిగుట్ట,జూన్17(నిజంచెపుతాం)



యాదాద్రిశ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని సోమవారం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పొరిక బలరాం నాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయఅర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన వెసులుబాటు కల్పించారు.అనంతరం అద్దాల మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం నిర్వహించగా, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి భాస్కర్ రావు స్వామి శేష వస్త్రం,అభిషేక ప్రసాదం అందజేశారు.

## లచ్చిమల్ల వెంకన్న ను పరామర్శించిన టి యు టి ఎఫ్ నాయకత్వం



పెన్ పహాడ్ జూన్ 17 నిజం చెపుతాం:

ఇటీవల చీదేళ్ళ గ్రామంలో మరణించిన లచ్చిమల్ల సైదులు కు నివాళి అర్పించి, టి యు టి ఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు లచ్చిమల్ల వెంకన్న ను, వారి కుటుంబ సభ్యలను పరామర్శించినారు టి యు టి ఎఫ్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కడెం సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయ్యాల భిక్షమయ్య,పంతంగి సత్తాయ్య, పాల్వంచ హరికిషన్, వల్లమాళ్ళ భాస్కర్, మేకల సూరిబాబు, కుమ్మరి కుంట్ల కృష్ణయ్య, గుండమల్ల మధుకర్, మచ్చ నర్సింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ముస్లిం సోదరులబక్రీద్ పండుగ



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 17 నిజం చెపుతాం

భక్తి విశ్వాసాలు త్యాగానికి ప్రత్యేకంగా జరుపుకునే బక్రీద్ పండగ ను సోమవారం ముస్లిం సోదరులు ఈద్ గా వద్ద ప్రార్థనలు చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రజలు ఈద్గా వద్దకు ముస్లిం సోదరులు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మౌలానా అబ్దుల్ ఆహాద్ బక్రీదు ప్రాముఖ్యతను వివరించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకోవడం జరిగింది. ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండ గాని రాములు గౌడ్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తుంగతుర్తి సదర్ ఉస్మాన్, జాన్ సార్, అన్వర్, దస్తగీర్, నజీర్ , అబ్దుల్, అలీ సాబ్, రఫిక్ ,భాష, అమీర్, ఎలక్ట్రికల్ యాకూబ్, తదితరులు పాల్గొన్నారు

## దేవుని గుట్ట తండాలో వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం...

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేలు**



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 17 నిజం చెపుతాం

మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి మహా క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ శ్రీదేవి..భూదేవి సతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి విశేష కళ్యాణం సోమవారం కన్నుల పండువగా జరిగింది. మహాక్షేత్రం షష్టమ వార్షికోత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేవదేవుని విశేష కల్యాణాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నిర్వహించిన కళ్యాణోత్సవంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు ఈ మేరకు వెంపటి గ్రామానికి చెందిన ఆర్యవైశు ్యలు పీటల మీద కూర్చొని శ్రీనివాసుని కల్యాణాన్ని జరిపించారు. వేద పండితులు మంత్రోచ్ఛారణతో పాటు కళ్యాణం విశిష్టతను, దాని వల్ల కలిగే మంచిని అర్థాలతో సహా వివరించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం నిర్వహణకు మహాక్షేత్రాన్ని రకరకాల పుష్పాలతో అలంకరించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణానికి ముందు దేవతామూర్తులకు వేదపండితులు చక్రస్నానం జరిపించారు. ఉదయం నిత్య అర్చన, తోమాల సేవ అనంతరం ఉత్సవ మూర్తులను స్నపన మండపం వద్దకు తోడ్కొని వచ్చి పాలు, పెరుగు, తేనే, సుగంధ ద్రవ్యాలతో, అభిషేకం, చూర్ణ, గంధోత్సవం నిర్వహించి ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో ఉన్న కోనేటిలో చక్రస్నానం జరిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ... నాకు అఖండ విజయాన్ని అందించిన ఈ నియోజకవర్గ ప్రజలను, దేవుని గుట్ట తండా ప్రజానీకాన్ని ఆ దేవుడు చల్లగా చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామం నుండి ఈ గుట్ట పైకి భక్తుల రవాణా సౌకర్యార్థం రోడ్డును, విద్యుత్ సౌకర్యాన్ని మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కోనేరును పరిశీలించిన ఎమ్మెల్యే ఇక్కడి విశిష్టతను ఎండోమెంట్ అధికారులకు వివరించి తగిన సౌకర్యాలు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ వేడుకల్లో గ్రామ అధ్యక్షులు గుగులోతు కాలు, గుగులోతు భాస్కర్, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,సుంకరి జనార్ధన్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పట్ల శంకర్, వివిధ గ్రామాల నాయకులు, దేవుని గుట్ట తండా గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ఉపాధి హామీ పనికి వెళ్లిన ఐఆర్ఎస్ అధికారి సందీప్ బాగ

## కూలీలతో కలిసి పనిచేసి ...ఉత్సాహం నింపిన వైనం



సూర్యాపేట ప్రతినిధి జూన్ 17 నిజం చెపుతాం

సాధారణంగా దినసరి కూలీలు.. ఉద్యోగం లేకుండా గ్రామాల్లో ఖాళీగా ఉండే వ్యక్తులు ఉపాధి హామీ పనికి వెళ్తారనేది మనందరికీ తెలుసు. అందుకే దీనిని కరువు పని అని కూడా అంటారు. ప్రజలు కరువులో ఉన్నప్పుడు ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోంది. అయితే తెలంగాణలోని సూర్యపేట జిల్లాలోని ఓ గ్రామంలో ఉపాధి హామీ పనిలో ఓ ఐఆర్ఎస్ అధికారి ప్రత్యక్షమయ్యారు. ఐఆర్ఎస్ అధికారి ఉపాధి హామీ పనికి వెళ్లడం ఏమిటని ఆశ్చర్యపోతున్నారా.. ఆయన చూసి రావడానికి పోలేదు. కూలీలతో కలిసి పని చేయడానికే వెళ్లారు. ఓ ఉన్నతాధికారి ఉపాధి హామీ పనులకు వెళ్లడం ఏమిటనే అనుమానం నివృత్తి కావాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.

### సామాన్య కుటుంబం నుంచి..

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని హుజూర్‌నగర్‌కు చెందిన సందీప్ బాగ ఐఆర్ఎస్ అధికారిగా.. బెంగళూరు సౌత్ సెంట్రల్ ట్యాక్స్ కమిషనరేట్‌లోని జీఎస్టీ ఇన్వెస్టిగేషన్ వింగ్ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. తన రోజువారీ పనిలో ఆయన బిజీగా ఉంటుంటారు. బెంగళూరులోని క్వీన్స్ రోడ్‌లోని సెంట్రల్ రెవెన్యూ బిల్డింగ్‌లోని 5వ అంతస్తులో ఆయన తన విధులు నిర్వర్తిస్తారు. సాధారణంగా పన్ను ఎగవేతకు సంబంధించిన కేసులను ఆయన డీల్ చేస్తుంటారు. ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగవేసిన వారి వివరాలు సేకరించి.. వారి నుంచి పన్ను మొత్తాన్ని రికవరీ చేయడం ద్వారా భారత ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచగలిగే బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

సందీప్ ఐఆర్ఎస్ అధికారిగా నిబద్ధత, అంకితభావంతో సందీప్ తన విధులను నిర్వహిస్తూ వస్తున్నారు. అదే సమయంలో గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఆయనకు సామాన్య జీవితం గడపాలని, పేద ప్రజలకు ఏదో ఒకటి చేయాలని.. అలాగే వారి జీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు.. సామాన్య ప్రజల ఎదుగుదలకు తన వంతు ప్రయత్నం చేయాలన్నదే సందీప్ నిరంతర ఆలోచన. దీనిలో భాగంగా ఐఆర్ఎస్ అధికారి సందీప్ తెలంగాణలోని సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామాన్ని సందర్శించాడు. ఆ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి.. వారితో కలిసి ఒకరోజు పనిచేశాడు. దీనికోసం ఆయన ఎటువంటి వేతనం తీసుకోలేదు.

సామాన్య ప్రజల కష్టాలను, బాధలను తెలుసుకోవడంతో పాటు.. వారితో కలిసి పనిచేసిన అనుభూతిని పొందేందుకు సందీప్ ఉపాధి హామీ పనిచేశారు. అలాగే భోజన విరామ సమయంలో కూలీలతో కలిసి భోజనం చేశారు. పని సమయం అయిపోయిన తర్వాత ప్రభుత్వ పథకాలపై కూలీలకు అవగాహన కల్పించారు. మహిళలకు స్వయం ఉపాధి పథకాల గురించి వివరించారు. అంతేకాకుండా పనికి వచ్చిన 152 మంది కూలీలకు ఒకరోజు వేతనం రూ.200ను సందీప్ తన నెలవారీ జీతం, పొదుపు ఖాతా నుంచి చెల్లించారు. చివరిగా అందరితో కలిసి బతుకమ్మ ఆడారు. ఓ ఐఆర్ఎస్ అధికారి తమ మధ్యలోకి వచ్చి సామాన్య వ్యక్తిలా పనిచేయడం ద్వారా కూలీల్లో ఆత్మగౌరవం, భరోసా పెరగడంతో పాటు స్వయం ఉపాధి దిశగా వారంతా ఆలోచించేందుకు సందీప్ చేసిన కృషిని పలువురు ప్రశంసిస్తున్నారు...

## అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి

**మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ రఫీ**



పెన్ పహాడ్, జూన్ 17, నిజం చెపుతాం:

త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని, అల్లా దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ రఫీ అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని పెన్ పహాడ్ ఈద్గా లో వారు పాల్గొని తోటి ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలు అన్నారు. దైవప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. భక్తిభావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదరాభావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ అమీర్ సాబ్ సయ్యద్, అలీ సాహెబ్, భాష, సయ్యద్, నసీర్, నజీర్, గులాం, మసుద, మహ్మద్ జాన్, రహిమాన్, చాంద్, మదర్, లత్తు, అజ్జు, లాల్, మీరా, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన సందర్భంగా ఎర్రవరంలో ప్రత్యేక పూజలు

**కాంగ్రెస్ నాయకులు నెట్టం నాగేంద్ర-**



కోదాడ,జూన్17(నిజం చెపుతాం)

కోదాడ మండలం ఎర్రవరం గ్రామంలో శ్రీ దూళ్ళ గుట్ట బాల ఉగ్ర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నందు ఎర్రవరం కాంగ్రెస్ నాయకులు నెట్టం నాగేంద్ర కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి జన్మదిన సందర్భంగా ఆ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి. ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో క్షేమంగా ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రాష్ట్రం విడిపోయి పది సంవత్సరములు అయినది కృష్ణ నీటి వాటాలు తేల్చాలి

- **సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**



పెన్ పహాడ్ జూన్ 17 నిజం చెబుతాం:

రాష్ట్రం విడిపోయి పదేళ్లు గడచినా కృష్ణా నది వాటాలు తేల్చడం లేదని, న్యాయంగా తెలంగాణకు రావాల్సిన నీటిని అందించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుపై నీట్ అవకతవకలు నీలి నీడలను కమ్మాయని వాపోయారు. నీట్ ఎగ్జామ్ లో జరిగిన అవకతవకలపై మోడీ నోరు విప్పాలని అన్నారు. కేంద్రంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా శ్రామికుల సమస్యల పరిష్కారానికి అనుకూలంగా లేకుండా ముందుకు పోతుందని, రైతులకు వ్యతిరేకంగా వ్యవహరించిన తీరును మార్చుకోవాలని సూచించారు. దేశాన్ని కార్పొరేట్ల చేతిలో పెట్టి సామాన్య ప్రజలను లూటీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మునుపటి కంటే 63 స్థానాలు తగ్గాయంటే బిజెపి ఏ విధంగా పతనమవుతుందో అర్థమవుతుందన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులలో విద్యుత్ కొనుగోలు విషయంలో పలు ఆరోపణలను ఎదుర్కొంటుందని, వాటిపై సమగ్ర విచారణ జరపడానికి జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే దానిని కేసీఆర్ వక్రీకరించడం న్యాయవ్యవస్థను ప్రజాస్వామ్యాన్ని గౌరవించకపోవడమే అని విమర్శించారు. మెదక్ లో మత ఘర్షణలకు తావివ్వకుండా ఇటీవల జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలాన్నారు. రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని, రుణమాఫీ విడతలవారీగా కాకుండా ఏకకాలంలో చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ నెల 19, 20 తేదీల్లో పార్టీ రాజకీయ అవగాహన శిక్షణ తరగతుల నిర్వహణకు కావలసిన స్థలాన్ని పరిశీలించారు. ఈ శిక్షణ తరగతులకు గ్రామ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని కనుక పార్టీ సభ్యులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ధనీయాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, వేల్పుల వెంకన్న, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, గుంజ వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, నెమ్మాది ఆడివయ్య, రమేష్, పీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు



కోదాడ,జూన్17(నిజం చెపుతాం)

కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగవీటి. రామారావు ఆధ్వర్యంలో సోమవారం కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి ఎన్. ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి, చందర్ రావు, మాజీ ఎడమ కాలువ చైర్మన్ టీ పీ సీ సీ డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు పార. సీతయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు భారీగా తరలివచ్చిన కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని కోదాడ నియోజకవర్గ ప్రజలకు మరింత కాలం వారు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కౌన్సిలర్ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తమ్మర గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు



కోదాడ,జూన్17(నిజం చెపుతాం)

కోదాడ పట్టణ పరిధిలో గల తమ్మర గ్రామం లో బొడ్రాయి సెంటర్ వద్ద కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి అయిన ప్రియతమ నాయకురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉత్తమ పద్మావతి రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ్మర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సొందు మియా ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీతారామచంద్ర స్వామి వారి దేవాలయ చైర్మన్ బత్తినేని వేణు, చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మూడో వార్డు కౌన్సిలర్ సామినేని నరేష,కంతం వెంకటయ్య, నారపు రాజు, రంగారావు, సామ రంగారెడ్డి, పోను బాటి శ్రీనివాసరావు, సామ రాధాకృష్ణ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్ కే. జాన్ మియా,ఎస్.కె. కాసులు, సుల్తాన్ కాటయ్య, ఎస్.కె నన్నే సాబ్, కనగల రాధాకృష్ణ, వంగూరు గోపి, తోళ్ల గురునాథం, వేలిది పద్మ రామారావు, తిరపయ్య,సత్యం ఫిరోజ్,హరి, హుస్సేను, మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి ఉత్తమ్ పద్మావతి దంపతులు



కోదాడ,జూన్17(నిజం చెపుతాం)

కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి పుట్టినరోజు సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ తో కలిసి కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది. తిరుపతిలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయాన్ని, శ్రీ కాళహస్తిలో వాయు లింగేశ్వర సహిత జ్ఞాన ప్రసూనాంబిక దేవి స్వామి వాళ్ళ దక్షిణామూర్తిని మరియు పలు ఆలయాలని సందర్శించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వినుకొండలో విశాలమైన షాదీఖానా 2 సంవత్సరాలలో పూర్తి చేస్తా

**వినుకొండ ఈద్గా మైదానంలో ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు**

**ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు**



వినుకొండ టౌన్ జూన్ 17(నిజం చెపుతాం) శాంతి, సంతోషానికి, త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అంటూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. భగవంతుడిపై విశ్వాసం, నిస్వార్థ గుణానికి మారుపేరుగా బక్రీద్ పండుగ నిలుస్తుందని అందరూ గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. త్యాగనిరతితోపాటు కోరికలు, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్‌లో దాగి ఉన్న ప్రధాన పరమార్థం అని తెలిపారు. బక్రీద్ సందర్భంగా వినుకొండ ఈద్గా మైదానంలో ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఈద్గా మైదానానికి తరలివచ్చిన ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇస్లాం బోధకులు బక్రీద్ సందేశం ఇస్తూ మంచి వర్షాలు కురవాలని, ప్రతి ఒక్కరూ పరస్పరం సౌహార్ధతతో మెలగాలని సూచించారు. బక్రీద్ స్ఫూర్తితో వినుకొండ ప్రజలంతా

సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈద్గా అభివృద్ధి చేయాలని గతంలో ముస్లిం సోదరలు అనేకసార్లు కోరారని, వారి కోరిక మేరకు తప్పకుండా తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కేంద్రంలో ఎన్డీయే, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారం లోకి వచ్చాయని కచ్చితంగా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, ఈద్గా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అలానే విశాలమైన షాదీఖానా కావాలని ముస్లింలు గతంలో కోరారన్న జీవీ ఎన్ఎస్పీ కాలనీలో తప్పనిసరిగా షాదీఖానా నిర్మాణాన్ని చేపడతామన్నారు. రానున్న 2,3 సంవత్సరాల్లో షాదీఖానాను పూర్తి చేసేలా ప్రణాళికతో ముందుకెళ్తున్నామని చెప్పారు. గుర్రం జాషువా గ్రంథాలయం, టీటీడీ కల్యాణ మండపం, ఎస్సీ, బీసీ భవనాలను కూడా భవిష్యత్తులో కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. ఎన్ఎస్పీ మైదానంలో అద్భుతమైన పార్కునూ తీర్చిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో తన గెలుపునకు ముస్లింలు ఎంతో సహకారం అందించారని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఈద్‌తో అందరి జీవితాలు ఆనందోత్సాహాలతో నిండాలని కష్టాలన్నీ తొలగి, కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాను వేడుకుంటున్నానని తెలిపారు జీవీ ఆంజనేయులు. కరుణ, త్యాగం, భక్తి విశ్వాసాలకు ప్రతీక బక్రీద్ అని దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ సందర్భంగా వినుకొండ ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి ఈ సామూహిక ప్రార్థనల్లో జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈద్గా మైదానానికి తరలివచ్చిన ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ శుభాకాంక్షలతో ప్రార్థనలు జరిపారు. ఇస్లాం మత పెద్దలు బక్రీద్ సందేశం ఇచ్చారు. మంచి వర్షాలు కురవాలని, ప్రతి ఒక్కరూ పరస్పరం సౌహార్ధతతో మెలగాలని సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా వినుకొండ నిలవాలని కోరుకున్నారు. ఈ ప్రార్థనల్లో రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీంఖాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్, టిడిపి నాయకులు సౌదగర్ జానీ భాష, గోల్డ్ కరిముల్లా, రియల్ ఎస్టేట్ జానీ, అజీజు ,కొండముట్ల సుభాని డబ్బా సుభాని, ఫరీద్, చికెన్ బాబు, సాహేబా, జిమ్ జాని, షబ్బీర్, పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు

వినుకొండ రూరల్ జూన్ 17(నిజం చెపుతాం)

భక్తి ప్రభత్తులతో, వివిధ కైకేర్యాలతో గత రెండు రోజులుగా వైభవంగా శ్రీ కోదండ రామాలయ ప్రథమ వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. సోమవారం స్వామివారి ఉత్సవ మూర్తులకు కలశస్నపన, మరియు భక్తులచే అభిషేకములు నిర్వహించారు.తదుపరి భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. స్థానిక శాసనసభ్యులు జీ.వి ఆంజనేయులు ఈ అభిషేక, పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేద పండితులు శ్రీ నారాయణం శశాంక్, జయచంద్, మోహనకృష్ణ, ఆలయ అర్చకులు శ్రీ నారాయణం రామమోహన్ ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో జివి ఆంజనేయులుకు స్వాగతం పలుకగా, ఆలయ ఈవో శ్రీ కొల్లి హనుమంతరావు, శివలింగ ప్రసాద్, చైర్మన్ కొల్లిపర సుబ్రహ్మణ్యం సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.రాత్రి స్వామివారికి ఊరేగింపు మరియు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భాగవతుల రవికుమార్, గజవల్లి నాగ పవన్ కుమార్ దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ మరియు వివిధ సత్సంగ సభ్యులు, పట్టణ ప్రముఖులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా ఒకే తరహాలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలి




ముఖ్యమంత్రికి ఎఐటియుసి నాయకుల విజ్ఞప్తి

వినుకొండ జూన్ 17(నిజం చెపుతాం) వినుకొండ శివయ్య భవన్ ఎఐటియుసి ఆఫీసులో ఎఐటియుసి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎఐటియుసి ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వివిధ రకాల పథకాలు అమల్లో ఉన్నాయని, 2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నవరత్నాల పేరుతో అవన్నీ తొలగించేసి కార్మికులను మోసం చేశాడన్నారు. ఇసుక పాలసీ అంటూ ఇసుక వ్యాపారం మొదలుపెట్టి ఇసుక కొరత సృష్టించి కార్మికుల ఆకలి చావులకు అప్పులకు కారకుడు అయ్యాడని విమర్శించారు. సంక్షేమ బోర్డుపై కన్ను పడి బోర్డులోని నిధులను విడతల వారీగా 1600 కోట్లు తీసుకొని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నవరత్నాలకు ఆ నిధులను వాడుకున్నారని, బోర్డులోని సభ్యులకు క్లయిమ్ చెల్లించకుండా కార్మికులను తిప్పలు పెడుతున్నారని, కార్మికులు పని ప్రదేశంలో ప్రమాదం జరిగి ఆసుపత్రి పాలైనా, చనిపోయినా, లేదా సహజ మరణం పొందినా పట్టించుకునే నాధుడు లేడన్నారు. అలాగే దేశవ్యాప్తంగా ఒకే తరహాలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని కొత్త ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పున ప్రారంభించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, సోమవరపు దావీదు, యస్ కె మస్తాన్, రాయబారం వందనం, కొప్పెరపు మల్లికార్జున, మరియ బాబు, సామేలు, సుభాని, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పేదలను వంచించాడు ఆ దేవుడు కూడా క్షమించడు

**వినుకొండ శ్రీ కోదండరామస్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న జీవి ఆంజనేయులు**



వినుకొండ రూరల్ జూన్ 17 (నిజం చెపుతాం) ఐదేళ్ల పాలనలో నిత్యం పేదలు, సామాన్య ప్రజల ఉసురు పోసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ లాంటి వారిని దేవుడు కూడా క్షమించడన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. 30 లక్షలమంది పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తానని మోసం చేసిన జగన్ తను మాత్రం రుషికొండలో 500 కోట్లకు పైగా ఖర్చు చేసి ఇంద్రభవనం నిర్మించుకున్నాడని, తాడేపల్లి ప్యాలెస్‌కు 45 కోట్లు పెట్టి సోకులు చేయించుకున్నాడని ఎద్దేవా చేశారు. ఇదే జగన్ చిత్తశుద్ధితో పనిచేసి ఉంటే ఆ మొత్తంతో కనీసం 30 వేలమందికి గృహవసతి సమకూరేదన్నారు జీవీ ఆంజనేయులు అన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో పేదల ఇంటికి ఇచ్చిన 1.8 లక్షల మొత్తాన్ని ఆధారంగా చేసుకునే తాను ఈ లెక్కలు చెబుతున్నా అన్నారాయన. సోమవారం వినుకొండ పట్టణంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు వేదాశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని జీవీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నసమారాధనను జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన జీవీ ఆంజనేయులు ప్రజల్ని ఎన్నివిధాలుగా మోసం చేయవచ్చో అన్నివిధాలుగా వంచించడమే కాకుండా తనను ఎందుకు తిరస్కరించారో తెలియడం లేదు, ఆ దేవుడికే తెలియాలి లాంటి డైలాగులు జగన్ ఇకనైనా మానుకుంటే మంచిదన్నారు.

# వైభవంగా గుమ్మిలేరు వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



ఆలమూరు: జూన్ 17 (నిజం చెపుతాం న్యూస్)

ఆలమూరు మండలం గుమ్మిలేరు లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి 36వ వార్షిక కళ్యాణోత్సవం సందర్భంగా ముందుగా స్వామివారికి గ్రామోత్సవం జరిపించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు విజయకుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో పలువురు వేద పండితులు శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. గ్రామానికి చెందిన గుణ్ణం త్రిసోను శ్రీ సంయుక్త దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కల్యాణోత్సవాలలో పాల్గొన్నారు. కల్యాణోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి భక్తి మండలి స్వామివారి భక్తి గీతాలు ఆలాపన చేశారు.

# రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీల్లో దుళ్లకి ద్వితీయ బహుమతి

**బహుమతి స్వీకరించిన ఎడ్ల యజమాని,గ్రామ జనసేన అధ్యక్షులు తూము శ్రీను**



తూర్పుగోదావరి జిల్లా: జూన్ 17 (నిజం చెపుతాం న్యూస్ కడియం) ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో శ్రీ నేరేళ్లమ్మ అమ్మ వారి జాతరని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు పందాల్లో జూనియర్ విభాగంలో మొత్తం 27 జట్లు పాల్గొనగా...తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం దుళ్ల గ్రామానికి చెందిన జనసేన పార్టీ అధ్యక్షులు తూము శ్రీనుకి చెందిన ఎడ్ల జత ద్వితీయ స్థానంలో నిలిచింది. కిలోమీటర్ దూరాన్ని 4.25 నిమిషాల్లో పరుగెత్తి ద్వితీయ స్థానంలో నిలిచాయి.విజేతలకి ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్-ఛార్జ్ వరుపుల తమ్మయ్యబాబు బహుమతులు అందజేశారు. ఆయన చేతుల మీదుగా ట్రోఫీతో పాటు 10 వేల రూపాయల ప్రైజ్ మనీని అందుకున్నారు. తూము శ్రీను, కాకినాడ జిల్లా కొప్పవరం గ్రామానికి చెందిన బండారు శ్రీను మెమోరియల్ కి చెందిన ఎడ్ల జత విజేతగా నిలిచింది.కాకినాడ సమీపంలోని కొవ్వాడకి చెందిన మట్టా నవనీత్ శ్రీ మణికంఠ ఎడ్ల జత తృతీయ స్థానం సాధించింది.రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు పందెం పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించి దుళ్ల గ్రామానికి గ్రామ జనసేన అధ్యకులు తూము శ్రీను కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు జన సైనికులు,కూటమి(టీడీపీ,బీజేపీ) కార్యకర్తలు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.తూము శ్రీనుకి అభినందనలు తెలిపిన వారిలో మాజీ సర్పంచ్ లు దూడల నాగేశ్వరరావు,చిట్టూరి అమ్మిరాజు,మాజీ ఎంపీటీసీ ఈదర నందేశ్వరరావు(నందబ్బు),తెలుగుదేశం నాయకులు ముమ్మిడి దేవి నాగేశ్వరరావు,ఎంపీటీసీ 2 పుత్సల బసవ శంకరం, గ్రామ బీజేపీ అధ్యక్షులు దూడల సత్యనారాయణ,జనసేన నాయకులు సూరపురెడ్డి భరత్, మెర్ల అయ్యప్ప,కొప్పుల వెంకటేశ్వరరావు(కుర్ర వెంకయ్య),మెర్ల శ్రీను, తోరాటి సత్తిబాబు, తోరాటి సతీష్, మెర్ల మణికంఠ, కామిరెడ్డి వెంకట రత్నం నాయుడు, తూము కాళీకృష్ణ, దంగేటి సాయి, సింహాద్రి విజయ్ లతో పాటు పలువురు జన సైనికులు,కూటమి కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు...



పోడూరు జూన్ 17,నిజం న్యూస్ ప్రతినిధి.

నర్సాపురం పట్టణంలో సోమవారం బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సాపురం ఈద్గా మరియు పెద్ద మసీదు (చాపల మసీదు) లో ఇమామ్ మౌలానా అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి, సెంటు అత్తరు లు పోసుకొని ఆయా మస్జిద్ లకు చేరుకున్నారు. నర్సాపురం నియోజకవర్గంలో ఉన్న పలు గ్రామాల నుంచి ముస్లింలు పెద్ద సంఖ్యలో బక్రీద్ ప్రార్థనలో పాల్గొనేందుకు విచ్చేశారు. నర్సాపురం ఈద్గా మరియు పెద్ద మసీదు (చేపల మసీదు) పార్క్ సెంటర్ లో ఉన్న మసీదు లో పట్టణంలోని మూడు మస్జిద్ ల జమాత్ సభ్యులు ఏమో మౌలానా అలీ బక్రీద్ ప్రార్థనలు నిర్వహించారు. పాత బజార్ పంజా సెంటర్ పార్క్ రోడ్డు మసీదులలో లో ప్రార్థనలు చేశారు. తొలుత . నర్సాపురం ఈద్గా పెద్ద మసీదు (చేపల మసీద్) మసీదులో ఇమామ్ మౌలానా ఆలీ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా ఇమామ్ ముర్షిద్ రజ్వి మాట్లాడుతూ శాంతి సామరస్యం ఇస్లాం అందించే సందేశం అని పేర్కొన్నారు. మహనీయ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి అనుచరులంతా బక్రీద్ పండుగను వేడుకల చేసేవారని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి ఆకలి దప్పికలను తీర్చడం కోసం సాటివారు కృషిచేయాలనేదే ఇస్లాం బోధిస్తుందని పేర్కొన్నారు. ప్రవక్త హాజరత్ ఇబ్రహీం అలైహి సలాం వారు దైవ మార్గంలో తనకు అత్యంత ప్రీతిపాత్రమైన తన కుమారుడు హాజరత్ ఇస్మాయిల్ అలైహి సలాం వారిని బలి ఇచ్చేందుకు సిద్ధపడతారన్నారు. అల్లా ప్రసన్నత ఆయనకు కలిగిందని పేర్కొన్నారు. కుమారుడికి బదులు గొప్ప బలి జంతువును ఆ ప్రదేశంలో ఉంచడం ద్వారా అల్లాహ్ పెట్టిన పరీక్షలో ఇబ్రహీం ప్రవక్త సఫలీకృతులయ్యారని ఇది ప్రపంచానికి చాటి చెప్పేందుకు ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా బక్రీద్ వేడుకలు నిర్వహిస్తారని ఆయన వెల్లడించారు.బక్రీద్ ఇస్లాం నెలల్లో చివరి నెల గా పేర్కొన్నారు. ఇదే సందర్భంలో సౌదీ అరేబియాలోని మక్కా నగరంలో కోట్లాదిమంది హజ్ యాత్ర చేస్తారని చెప్పారు. నమాజ్ అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .లోక కళ్యాణం కోసం మంచి విస్తరించాలని ప్రార్థించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో సంపూర్ణ జీవనం సాగించాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లింలు ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాజా మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో మస్జిద్ ఆవరణలో ఉన్న పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లి పులు జల్లి వారికి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నర్సాపురం లో అత్యధికంగా ముస్లింలు నివసించే పాత బజార్ పంజా సెంటర్ పార్క్ రోడ్డు రైతు బజార్ ఏరియా ప్రాంతాల్లో బక్రీద్ పండుగ వాతావరణం కనిపించింది.నర్సాపురం బక్రీద్ పండుగ సందర్భంగా జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ బుల్లి మస్తాన్ దావూద్ ఖాన్ యూసఫ్ మౌలాలి కాజా సర్కార్ తదితరులు ప్రార్థనలో పాల్గొన్నారు.

# మధుకర్ దత్తాత్రేయ దేవరస్ స్ అందరికీ ఆదర్శం. ఆర్ఎస్ఎస్ నాయకులు



ధర్మవరం జూన్ 17 (నిజం చెపుతాం) రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అయిన బాలా సాహెబ్ దేవరసుగా ప్రసిద్ధి చెందిన, తృతీయ సర్సంగ్ చాలక్ మధుకర్ దత్తాత్రేయ దేవరస్ వర్ధంతి సందర్భంగా ఆర్ఎస్ఎస్ నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు చేసిన సేవలను కొనియాడా రు. దేవదాస్ తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో నాగపూర్ లో జన్మించి, ఆంధ్రప్రదేశ్లో తిరిగి అంచలంచెలుగా ఆర్ఎస్ఎస్కు సేవలను కొనసాగించడం జరిగిందని తెలిపారు. బాలా సాహెబ్ దేవరస్ ఆర్ఎస్ఎస్ చీఫ్ గా ఉన్న కాలంలో బురావు దేవరస్ ఉత్తర భారత దేశంలోని సంస్థలో తీరిక పాత్ర పోషించడం జరిగిందన్నారు. డాక్టర్ కే.బి హెచ్ కే వార్ స్ఫూర్తితో వారు వారి జీవితాన్ని ఆర్ఎస్ఎస్ లక్ష్యాలకు అంకితం చేయడం జరిగిందన్నారు. హిందు అంటే ఏ విధమైన ఒక మత విశ్వాసానికి మాత్రమే పరిమితం కాదని హిందువు అనేది ఒక సంస్కృతిని విశ్వసించే వారిని కలిగి ఉంటుందని తెలిపారు. కాబట్టి హిందూ అంటే ప్రత్యేకమైన మత విశ్వాసము అని అర్థం కాదు అని ఒకే దేశం- ఒకే సిద్ధాంతం అని తెలిపారు. వీరి హయాంలోనే హిందూ సమాజం షెడ్యూల్ కులాల సభ్యుల అభ్యున్నతికి సేవా భారతి ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ అనేక కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. సేవా భారతి ద్వారా ఆర్ఎస్ఎస్ వాలంటీర్లు పాఠశాలలను ప్రారంభించడం జరిగిందని, మురికివాడల ప్రజలకు అంటరాని వారికి వృత్తిపరమైన కోర్సులు కూడా అందించడం జరిగిందని తెలిపారు. అంటరానితనం తప్పు కాకపోతే ప్రపంచంలో ఏది కూడా తప్పు కాదు అని దేవరస్ చెప్పడం జరిగిందని తెలిపారు.

## ముస్లిం సోదరులకు ఈద్ -ఉల్ - అదా శుభాకాంక్షలు

**- కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి.**



కల్వకుర్తి పట్టణం జులై 17 ప్రతినిధి సిద్దిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేకంగా ముస్లిం సోదరులను కలిసి ఈద్ ముబారక్ తెలిపారు. దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి పత్రిక అయిన బక్రీద్ ఈద్ ఉల్ అదా పండగ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాల ముస్లి%శీ% సోదరులందరికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.పవిత్రమైన బక్రీద్ పండుగ, త్యాగం, సహనం ఇచ్చే సందేశాలకు ప్రతీక అని దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ.ఆత్మీయ ముస్లీం సోదరులందరు ఈ పండుగ జరుపుకుంటారని అయన అన్నారు కరుణకు, భక్తికి, విశ్వాసానికి,ఐక్యత కు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆకాంక్షించారు. అల్లా అనుగ్రహం, మహ్మద్ ప్రవక్త ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అభిలాషించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు మాజీ మంత్రి చిత్రంజన్ దాస్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ ఎజాస్, ముస్లిం సోదరులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**- కాప్రా మసీద్ లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 17,( నిజం న్యూస్) త్యాగానికి ప్రతీక బక్రీద్ పండగ, కాప్రా మసీదులో జరిగిన ప్రార్థనలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూత్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తోంది అని దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం, ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలని ఆయన కోరారు. దేవుడి దయతో ప్రజలందరూ ఆరోగ్యాలు, సుఖ శాంతులుతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉప్పల్ నియోజకవర్గం లో ఎల్లప్పుడూ మత సామరస్యం వెల్లివిరియాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరి సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ బద్రుద్దిన్ , టిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, రహీమ్ ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విష్ణు డిజిటల్స్ ప్రారంభంలో ముఖ్య అతిథి బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 17,( నిజం న్యూస్) ఉప్పల్ భగయత్ లోని లక్కీ క్రికెట్ బాక్స్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన విష్ణు డిజిటల్ ను ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి చంద్ర శేఖర్, గంధం నాగేశ్వరరావు, మక్కల శేఖర్, ఉప్పల్ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి జూన్ 17 (నిజం చెపుతాం) నారాయణఖే నియోజకవర్గం నిజాం పేట్ మండలం మునిగే పల్లి గ్రామం చర్చి ఫాస్టర్ అనిల్ కుమార్ కూతురి గారి మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా చిన్నారి కి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.వారితో మండలం పార్టీ అధ్యక్షులు ఈశ్వరప్ప మాజీ సర్పంచ్. జింకల వెంకటేశం. కృష్ణ. నారాయణ. కిషన్.. ఇలియాస్ పటేల్. ప్రవీణ్ కుమార్ .తదితరులు పాల్గొన్నారు

## రామంతపూర్ డివిజన్ పలు కాలనీలలో పలుసమస్యలపై పర్యటించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 17, (నిజం న్యూస్) రామాంతపూర్ డివిజన్ ,సత్యానగర్ ,రవిందర్ రెడ్డి నగర్,లక్ష్మి శ్రీకాంత్ నగర్,శ్రీనగర్ కాలనీలలో ఎమ్మెల్యే సోమవారం పర్యటించారు ,డివిజన్ పరిదిలోని కొత్తగా ఏర్పడ్డ పలు కాలనీల సమస్యలు -సరైన రోడ్లు ,డ్రైనేజ్ పైపులైన్లు,మంచినీరు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందిపడుతున్నామని కాలనీ వాసులు ఎమ్మెల్యే కు వారి సమస్యలను తెలుపగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా కాలనీ లో డ్రైనేజ్ పైపులైన్ , రోడ్లు , తాగునీరు సమస్యలను పరిష్కరించటంతో పాటు, పారిశుద్ధ నిర్వహణ మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ,కాలనీ లో సమస్యలు ఉంటే తన దృష్టికి తిసుకువస్తే వెంటనె పరిష్కరించేందుకు చర్యలు తిసుకుంటామన్నారు ఈ కార్యక్రమము లో బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు,శంకర్ అన్న ,సురం శంకర్,మహేందర్ ,సంద్య ,లక్ష్మి ,సాగర్,ప్రశాంత్ గౌడ్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి , మద్దురి శ్రీనివాస్, విజయలక్ష్మి ,ముత్యాల మధు,ప్రవీణ్ ,సంతోష్, కాలనీ వాసులు కృష్ణ రెడ్డి ,వెంకట చారి ,సతీష్, పండు ,సోమయ్య ,రమేష్ ,ధనుంజయ్ ,సిద్ధిరాములు,తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు,

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 17,( నిజం న్యూస్ ) ఉప్పల్ డివిజన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డిపరిశీలించారుసోమవారం ఉప్పల్ కుమ్మరిబస్తీ లో 30లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. దీంతో కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి మున్సిపల్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి పనులను పర్యవేక్షించారు. పనుల నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కుమ్మరి బస్తి లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కూడా చర్యలు చేపట్టినట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గుమ్మడేల్లి శంకరయ్య ,గుమ్మడేల్లి కృష్ణ గుమ్మడేల్లి బుల్లెట్ కృష్ణ మీనంపల్లి ఆండాలు సల్ల ప్రభాకర్ రెడ్డి ,మాశెట్టి రాఘవేందర్,పొట్లూరి వెంకటేష్. గుమ్మడేల్లి లక్ష్మణ్ , గుమ్మడేల్లి సురేష్ ,గుమ్మడేల్లి రాజు ,గుమ్మడేల్లి రాజేందర్ ,గుమ్మడేల్లి బాలకిషోర్ ,గుమ్మడేల్లి ఉదయ్ ,కన్నమైనా బలరాజ్.శేఖర్ ,కాన్నమైన నరేష్.సాయి ,తీగ గిరి .బలు.పాల్గొన్నారు

## ఎంపీగా గెలిచిన డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 17,( నిజం న్యూస్) పార్లమెంట్ ఎన్నికలలో నాగర్ కర్నూల్ ఎంపీగా గెలుపొందిన డా. మల్లు రవి ని భువనగిరి ఎంపీగా గెలుపొందిన చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసి అభినందనలు తెలియచేసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రాష్ యాదవ్,

## నాణ్యతలేని స్కూల్ యూనిఫారం, షూస్, పార్కింగ్ లేని బట్టల దుకాణం






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 17,(నిజం న్యూస్) ఉప్పల్ మెయిన్ రోడ్డులో రింగ్ రోడ్డు సమీపంలో అయ్యప్ప టెక్స్ టైల్స్ దుకాణంలో నాణ్యతలేని స్కూల్ యూనిఫామ్స్ షూస్ బెల్ట్స్ అధిక ధరలకు అమ్ముతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు, స్కూల్ స్టార్ట్ అవడంతో రికమండు చేసి పాలన షాపులోనే కొనండి అని స్కూల్ యాజమాన్యం చెప్పడంతో తల్లిదండ్రులు ఆ షాప్ కు క్యూ కట్టారు, పార్కింగ్ లేకుండా షాప్ ముందట రోడ్డుపైన ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపివేయడం రోడ్డుకు అడ్డదిడ్డంగా బండ్లను నిలవడం ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని షాప్ యజమానికి చెప్పిన పట్టించుకోకపోవడం లేదని ఇట్టి విషయంపై ట్రాఫిక్ వాళ్ళు చూసి చూడనట్టుగా ఉంటున్నారని వాహనదారులు అంటున్నారు

## త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి జూన్ 17 (నిజం చెపుతాం) "ఖేడ్" ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ముస్లిం సోదరీ సోదరీమణులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్లు సంజీవరెడ్డి అన్నారు. తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని ఆయన అన్నారు.



## ఊరడమ్మా తల్లి గుడి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం ఎంపీ సురేష్ షెట్కార్



నారాయణాఖేడ్ నియోజికవర్గం మనూర్ మండల్ పుక్కుర్తి గ్రామంలో గల ఊరడమ్మా తల్లి గుడి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ సంగా రెడ్డి నారాయణ ఖేడ్ జూన్ 17(నిజం చెపుతాం )ఊరడమ్మ తల్లీ వార్షిక కార్యక్రమంలో పాల్గొని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పోతుల సంగారెడ్డి,పోతుల మైపాల్ రెడ్డి సురేష్ షేట్కార్ శాలువాతో సన్మానించారు.వారితో మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, రషీద్, సంగమేష్ పటేల్, సంతోష్ పటేల్ కలరు

## బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 17(నిజం చెపుతాం): పవిత్ర బక్రీద్ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కేంద్రమైన ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను కలిసి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కౌన్సిలర్లు సంఘ లింగం,ఎంబేరి నాగభూషణం ఆడెపు మధు,కాంగ్రెస్ నాయకులు ఎంబేరి సత్యనారాయణ, ఖయ్యూమ్ ,రిజ్వాన్ ,రియాజ్ ఏ ఆర్ అక్బర్ ,సైఫుద్దీన్ ,పసుల కృష్ణ ప్రసాద్,బన్న రాజేష్, మేదరి లక్ష్మణ్, జాగిలం భాస్కర్ ,ముక్కెర రాజేష్ సదుల వెంకటస్వామి,ఎడ్ల రమేష్ చిట్యాల లక్ష్మీనారాయణ,చిట్యాల అశోక్ ,రసూల్,చిట్యాల సందీప్ తదితరులు ఉన్నారు.

## గోశాల యోగశాల స్థల కేటాయింపులో పూర్తి సహకారం అందిస్తా

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 17,( నిజం న్యూస్)టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తపస్య ఫౌండేషన్ ఉప్పల్ ఆచార్యవేద సింధు , బొల్లా విజయ్ కుమార్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి గోశాల యోగశాల గురించి ప్రభుత్వ స్థలము కేటాయించాల్సిందిగా కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సానుకూలుగా స్పందిస్తూ వెంటనే తన లెటర్ హెడ్ ద్వారా కలెక్టర్ కి దరఖాస్తు చేస్తానని, ప్రభుత్వం స్థలం కేటాయించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మహేందర్ జైస్వాల్, పత్తిపాక లక్ష్మణ్, గంగాధర్ మహాజన్, మొదలగు వారు పాల్గొన్నారు

## కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి మచ్చ కవితకు చిరు సన్మానం



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 17(నిజం చెపుతాం):కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత మహిళల పట్ల శ్రద్ధ వహించి మహిళలకు ఏ సమస్య వచ్చిన ముందుండి వారి సమస్యల పరిష్కారాలకు కృషి చేస్తున్నందుకు పట్టణ కిస్మత్ బీడీ అధినేత కూతురు కాంగ్రెస్ నాయకురాలు చింత రూపాలత-అశోక్ తమ ఇంట్లో మర్యాదపూర్వకంగా మచ్చ కవితను కలిసి చిరు సన్మానం చేశారు .అనంతరం చింత రూపాలత మాట్లాడుతూ పట్టణంలో ఎంతోమంది మహిళలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, అలాంటి మహిళల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఆమె కోరారు.ముందు ముందు పట్టణంలో మహిళలకు ఎలాంటి ఆపద వచ్చినా తాను ఉన్నానని ముందుకు వచ్చి వారి ఆపదలో పాలుపంచుకోవాలని మచ్చ కవిత ను ఆమె కోరారు.

## ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీఐ సత్యనారాయణకు సన్మానం



ఇల్లందు న్యూస్, జూన్ 17: ఇల్లెందుకు నూతనంగా సీఐ బాధ్యతలు చేపట్టిన బత్తుల సత్యనారాయణ ను ఆదివారం ఇల్లెందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో క్లబ్ జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమాల శాలువతో సన్మానించారు. అనంతరం ఇల్లందు పట్టణంలోని శాంతిభద్రతల గురించి జర్నలిస్టులను అడిగి తెలుసుకున్నారు శాంతి భద్రతల సంరక్షణ కోసం ప్రజలు రాజకీయ నేతలు జర్నలిస్టులు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి తో పాటు శివ,జహరాభీ, కుమారి,దొడ్డ రాజు, శశి,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు పట్టణ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు

**- బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు**





ఇల్లందు జూన్ 17 నిజం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు పట్టణం:త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్ ) పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు గారు శుభాకాంక్షలు. జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ చాటుతుంది అని అన్నారు తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు కొంత పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదు అనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ కలిగిస్తుంది అని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ

**- హోమం, బోనాలతో మహిళల సందడి..**





కరకగూడెం, జూన్ 17 ( నిజం న్యూస్): అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం కరకగూడెం మండలం చిర్రమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజారులు ఈశ్వరయ్య, ఆధ్వర్యంలో గ్రామ పెద్ద పిచ్చయ్య, గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ఠ పూజారులు ఈశ్వరయ్య వీర ఖడ్గంతో బూడిద గుమ్మడికాయలతో ఊరు పొలిమేరలలో కట్టు పోసి గుమ్మడికాయ కొట్టి దిష్టి తీశారు నాలుగు దిక్కుల కట్టు పోసి గ్రామస్తులు తెచ్చుకున్న బూడిద గుమ్మడికాయలు వారి ఇంటి వద్ద కొట్టి దిష్టి తీశారు. అనంతరం ఊరేగింపుగా గుడి వద్దకు చేరుకున్న గ్రామస్తులు నవగ్రహ హోమంలో ప్రత్యేక నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ పోతురాజు విగ్రహాలకు తొమ్మిది రకాల అభిషేకాలు నిర్వహించారు. పాలు, పెరుగు, నెయ్యి, పూలు, పండ్లు, అభిషేకం నిర్వహించి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. అనంతరం విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు తయారు చేసుకున్న బోనాలు ఊరేగింపుగా తీసుకుని వచ్చే అమ్మవార్లకు బోనం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.

## పెండింగ్లో ఉన్న పోడు భూములకు పట్టాలు అందించాలి



పెనుబల్లి : జూన్ 17 (నిజం న్యూస్ ) పెనుబల్లి మండలం పార్థసారథి పురం గ్రామంలో సోమవారం పోడు సాగుదారుల సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథం అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పోడు సాగు దారులు అందరికీ ఐటీడీఏ ద్వారా బోర్లు కరెంటు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పోడు భూములు పట్టాలు రాని వారికి త్వరగా మంజూరు చేయాలన్నారుగిరిజనేతర పేదలు పోడు సాగులో ఉన్న వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు గతంలో గిరిజనుల పై పెట్టిన కేసును ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల ద్వారా పోడు భూములకు వెళ్లేందుకు రహదారులు నిర్మించాలని కోరారు ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతి రావు సంఘం సభ్యులు పాయం రాములు గుంజ దాసు సాయం కన్నప్ప గుంజా గోపాలకృష్ణ మహేష్ నాగమణి విజయలక్ష్మి పద్మ రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# మేము చెప్పిందే శాసనం.... మీరు ఫీజులు ఇవ్వవలసిందే....!!

- ● క్వాటర్ ధర నిర్ణయించారు.. కానీ, స్కూలు ఫీజులు నిర్ణయించలేకపోయారు
- ● 'కార్పోరేట్' దోపిడీని అడ్డుకునేదెవరూ.. ?
- ● ఎల్.కేజీ నుంచి టెన్త్ క్లాస్ వరకు అధిక ఫీజులు
- ● ఎల్ కేజీకి రూ.50 వేల నుంచి లక్షల్లో వసూలు
- ● పాఠశాల అందినకాడికి దోచుకుంటున్న వైనం
- ● విద్య హక్కు చట్టం 2009 అమలు జాడేది.?
- ● స్కూల్ ఎడ్యూకేషన్, బోర్డుల అధికారుల నిర్లక్ష్యం
- ● సర్కారు మారిన, విద్యావ్యవస్థలో కనిపించని మార్పు
- ● మామూళ్ల మత్తులో జోగుతున్నారనేది బహిరంగంగా చర్చించుకుంటున్నారు.
- ● నిద్రమత్తులో ప్రిన్సిపల్ సెక్రటరీలు, కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు...
- ● స్కూళ్లలోనే బుక్స్ డ్రెస్సులు స్కూల్ కు సంబంధించిన మెటీరియల్ మొత్తం స్కూల్లోనే అమ్మకాలు
- ● పినపాక మండలంలోని ప్రవేట్ స్కూల్ లలో సంబంధించిన మెటీరియల్ మొత్తం అమ్మకాలు పట్టించుకోని అధికారులు.
- ● గ్రామాలలో ఏజెంట్లను పెట్టి పిల్లలని టార్గెట్ చేసి మా స్కూల్ కి రావాలని అని తల్లిదండ్రులని ఇబ్బంది పెడుతున్న ఏజెంట్లు...
- ● 'నీకింత - నాకింత' అన్నట్టుగా ప్రభుత్వ అధికారులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు..









పినపాక/కరకగూడెం:- జూన్ 17 నిజం న్యూస్ :ప్రవేట్ స్కూల్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చదువుకునే రోజులు పోయి చదువును కొనే రోజులు వచ్చినయి. పేదోడి పిల్లవాడిని బడికి పంపుదామంటే సర్కారు బడుల్లో మాస్టర్లు లేక, ఉన్నా సమయానికి రాక, తాగేటందుకు మంచినీళ్లు ఉండక, ఆడపిల్లలు కాలకృత్యాలకు వెళ్లామంటే బాత్రూంలు అసలే లేక గుక్కపట్టి ఓర్చుకోవాల్సిన దుస్థితి. అరె ఇంకేంది ఇన్ని సౌవలత్ లు ఉన్నంక.. ఎవరన్నా వచ్చి గవర్నమెంట్ పాఠశాలకు పోరగాండ్లను తోలుతారని అడిగేటోన్ని దేనితో కొట్టాల్నో మీరె చెప్పాలె. 'జమ్మి ఆకుతో విస్తరి కుట్టినట్లు' ఉంటది రాష్ట్రంలో సర్కారు చదువు పరిస్థితి, పోనీ ఈ సంగతి ఇట్లుంటే.. కూలో నాలో చేసుకొని బతికే భార్యాభర్తలు పిల్లలను ప్రయివేటు స్కూల్లో చేర్పిందామంటే బడి గేటు కూడా దాటే పరిస్థితి కానరాట్లేదు. కార్పోరేట్ వ్యవస్థల మాయజాలంతో విద్యావ్యవస్థనే భ్రష్టుపట్టిపోయింది. ఒకవేళ ధైర్నం జేసి బళ్లో చేర్పిద్దామని వెళ్తే చాలు.. ముందుగాల్నె అడ్మిషన్ పేరుతో వేలల్లో వసూలు చేస్తరు. ఇగ అంతేకాదు ముందుంది ముసల్ల పండగ, ఎల్. కేజీ నుంచి టెన్త్ క్లాస్ దాకా ఫీజుల జోలి తీసేతట్టు లేదు. కేజీ సెక్షన్ కే రూ.50వేల నుంచి 1లక్షకు పైనే కానీ తక్కువ లేదంటే అతిశయోక్తి కాదు. ఇంత జరుగుతుంటే ప్రభుత్వం ఏం జేస్తుంది అని మాత్రం అడగొద్దు. విద్యాహక్కు చట్టం 2009 అమలు కావట్లేదా.. ప్రైవేటు స్కూల్లో ఫీజు నియంత్రణ లేదా అని క్వశ్చన్ లు వేస్తే.. అబ్బే లేదు.. మేం ఫీజు స్ట్రక్చర్ ఇంకా తయారు చేయలే.. నిమ్మలంగా చేత్తం.. వచ్చే విద్యా సంవత్సరం దాకా ఆగరాదు. తొందరెందుకు అనే సమాధానం వస్తదీ ఎడ్యుకేషన్ బోర్డు నుంచి, 'ఎలుక తోక తెచ్చి ఎన్నినాళ్ళు ఉతికినా నలుపు నలుపే కానీ తెలుపు కాదు' అన్నట్టు ఎన్ని ప్రభుత్వాలు మారిన విద్యా వ్యవస్థ తీరు మారదు అనేది సుస్పష్టం.రాష్ట్రంలో విద్యను ప్రైవేటు పరం జేసింది. ప్రభుత్వం. స్కూల్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అలసత్వం మూలంగా ఫీజు నియంత్రణ లేకుండా పోయింది. 'నీకింత నాకింత' అన్నట్టుగా ప్రభుత్వ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారనేది బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఎల్కేజీ నుంచి టెన్త్ క్లాస్ వరకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ పేద ప్రజల్ని జలగల్లా పట్టిపీడిస్తున్నారు. కార్పోరేట్ సిస్టంలో సామాన్య, మధ్యతరగతి పిల్లలను ప్రైవేటు స్కూల్లో చేర్పించడం కలగానే మిగిలేటట్టు ఉంది. ఎల్ కేజీ సెక్షన్కి ఇంత ఫీజు, 1 నుంచి 5వ తరగతి వరకు, 6 నుంచి టెన్త్ క్లాస్ దాకా, ఈ విధంగా వసూలు చేయాలని ప్రభుత్వం నిబంధనలు (ఫీజు స్ట్రక్చర్) పెట్టాల్సి ఉంటుంది. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 25% కోటా కింద ప్రైవేట్ పాఠశాలలు పేద పిల్లలకు అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అలాంటి పరిస్థితి ఎక్కడా లేదు. ప్రైవేటు స్కూల్స్ లో కనీస సౌకర్యాలు లేవు.. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం విశాలమైన తరగతి గదులతో కూడిన సొంత భవనం కలిగి ఉండి, ఆట స్థలం ఉన్న పాఠశాలలకు మాత్రమే ఎడ్యుకేషన్ బోర్డు పరిషన్ ఇవ్వాలి. కానీ విద్యాశాఖ అధికారులు మామూళ్లు తీసుకొని ఎలాంటి వసతులు లేకున్నా గానీ స్కూల్, అనుమతులు ఇచ్చేస్తున్నారు. అంతేకాకుండా వాటిపై నియంత్రణ కూడా పెట్టకపోవడం గమనార్హం.2024-25 విద్యా సంవత్సరం నేది (జూన్ 12)తో ప్రారంభం అయ్యింది. 'దేవుడు వరం ఇచ్చినా పూజారి వరం ఇవ్వడు' అన్నట్టు కొత్త విద్యా సంవత్సరం వచ్చి స్కూల్స్,స్కూల్ లలో అడ్మిషన్లు పూర్తి అయినప్పటికీ ఇంకా ప్రభుత్వం ఫీజు స్ట్రక్చర్ డిసైడ్ చేయక పోవడం విడ్డూరంగా ఉంది. దీంతో కార్పోరేట్ స్కూళు,, అందినకాడికి దోచుకుంటున్నాయి. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయి. స్కూలు రాధిక ఎక్సెంట్ శ్రీవిద్య స్కూల్ లలో 50 వెల రూ. నుండి 80 వేల - 1 లక్ష వసూలు చేస్తుండడం గమనార్హం. ఈ ఫీజుల మాటలు వింటుంటే పిల్లల పేరెంట్స్ గుండెల్లో గుబులు మొదలైతుంది. 'నెత్తిన నోరుంటేనే పెత్తనం సాగుతుంది' అన్నట్టు ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులకు మామూళ్లు చేస్తున్నరు. కాబట్టి కార్పోరేట్ స్కూల్స్, హవా నడుస్తోంది అనే ఆరోపణలు ఉన్నాయి.తెలంగాణాలో విద్యావ్యవస్థను కార్పోరేట్ కాలేజీలు, స్కూల్స్ సత్తెనాల్ చేశాయి. ఇంత జరుగుతున్నా ఎడ్యుకేషన్ బోర్డు ఏం చేస్తుంది అనేది ప్రశ్న అసలు ఏం జరుగుతుందో తెలియని దుస్థితిలో ఎడ్యుకేషన్ వ్యవస్థ ఉండడం గమనార్హం. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు, కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు నిద్రమత్తులో జోగుతున్నారు అనే అపవాది మూటగట్టుకుంటున్నారు. లక్షల్లో జీతాలు తీసుకుంటూ ఎడ్యుకేషన్ బోర్డులో పనిచేసే ఉన్నతాధికారులు కనీసం ప్రైవేటు విద్యా వ్యవస్థను గాడిలో పెట్టకపోవడంపై మేధావులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైన రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు చొరవ చూపి కార్పోరేట్ స్కూల్స్, వసూలు చేస్తున్న అధిక ఫీజులను కట్టడిచేసి ఫీజుల నియంత్రణ చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్ నాయకులు దుర్గం సందీప్, సురేందర్, జాడి ప్రకాష్, జిమ్మిడి జగదీష్, జాడి దినేష్, రితీష్ జాడి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది కాంగ్రెస్సే... ఇచ్చేదీ కాంగ్రెస్సే

**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



ఖమ్మం బ్యూరో జూన్ 17(నిజం చెపుతాం)రాష్ట్రంలోని జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందనీ, రాబోవు రోజుల్లోనూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఇండ్ల స్థలాలు ఇచ్చేది కూడా మా ప్రభుత్వమేనని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. దశాబ్దకాలంగా పెండిరగ్లో ఉన్న ఇండ్ల స్థలాలు, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ సీఎంను కలిసి పలు సమస్యలపై వినతపత్రం సమర్పించారు. జర్నలిస్టుల సమస్యల సమస్యలను పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందనీ, ప్రస్తుతం ఉన్న ప్రజాప్రభుత్వం ప్రజాపాలన అని రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి సంక్షేమంలో ముందడుగు వేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో ఖమ్మంతో పాటు పలు జిల్లాల్లో గత ప్రభుత్వం కేవలం మాటలు చెప్పి జర్నలిస్టులను మోసం చేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. మాది మాటల ప్రభుత్వం కాదనీ, జర్నలిస్టులకు అండగా నిలుస్తామని అన్నారు.

**డిమాండ్లపై వినతి పత్రం అందజేత..**

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను అనేక సంవత్సరాల నుండి చేసిన పోరాటాల ఫలితంగా గత ముగ్గురు ముఖ్యమంత్రుల సాక్షిగా నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా జర్నలిస్టులకి వెంటనే ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఆదేశాలు ఇప్పటం జరిగిందని వినతిపత్రం పేర్కొన్నారు. ఈ మేరకు 26.05. 2023న జి.ఓ నెం. 147 ప్రకారం 23 ఏకరాల రెండు కుంటల భూమి. జర్నలిస్టులకు కేటాయిస్తూ జి.ఓ జారీ చేశారు. ఇందులో 8 ఎకరాల రెండు కుంటల భూమికి అధిక రేట్లు ఉన్నందున ప్రత్యామ్నాయ భూమిని కేటాయించాలి. జర్నలిస్టులందరికి 23 ఏకరాల ఇండ్ల స్థలాలుగా ఎకరాల భూమి ఇండ్ల స్థలాలుగా పంపిణి చేయాలి. 14 ఏకరాలు మాత్రమే కేటాయిస్తాము. మిగిలిన భూమిని తరువాత ఇస్తాం అని జర్నలిస్టులను మోసగించే పనిని అధికారులు చేస్తున్నారు. ఈ విధానాన్ని విరమించు కోవాలని అధికారులని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2024 వరకు ఉన్న అర్హులు అయిన జర్నిలిస్టులు అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలాని కోరుతున్నాము. అక్రిడిటేషన్ గడువు ఈ నెల చివరితో ముగుస్తున్నందున, కార్డులను రెన్యువల్ చేయాలని కోరుతున్నాము. లేదా కోత్త కార్డులు ఇవ్వాలి. జర్నిలిస్టుల బస్ పాసులను రెనువల్ చేయాలి. హెల్త్ కార్డులను పునరిద్దరించాలనీ, రైల్వే పాసులు పునరుద్దరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డు ఉన్న ప్రతీ జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా బస్ పాస్లో 1/3 రాయితిని వర్తివంచేయాలని కోరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, డిప్యూటీ సెక్రెటరీ మందటి వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి విజేత, వనం నాగయ్య, మందుల ఉపేందర్, ప్రెస్క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్, టెంజూ పట్టణ అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా నాయకులు కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, టీఎస్ చక్రవర్తి, వెంకటకృష్ణ, తోట గణేష్, సంతోష్, పిన్ని సత్యనారాయణ, ఈశ్వరి, వెంకటరెడ్డి, ఉత్కంఠం శ్రీనివాస్, పానకాల రావు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**- ఈద్గాలో ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సహోదరులు**





చర్ల జూన్ 17 (నిజం న్యూస్) బక్రీద్ వేడుకల నును మండలంలోని ముస్లింలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా బక్రీద్ వేడుకలను ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు.చర్ల మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో ఉన్న ఈద్గాలో ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ నమాజ్ ప్రార్ధనలు చేశారు.త్యాగానికి ప్రతీక ఈద్, ఉల్,అదా బక్రీద్ ప్రాముఖ్యత దాని విశిష్టతను ఇమామ్ పఠాన్ అజ్మత్ ఖాన్ భక్తులకు వివరించారు. త్యాగం, స్నేహం, పవిత్రత, దయ గుణానికి ప్రతీకగా నిలిచిన పవిత్రమైన రోజు బక్రీద్ పండుగ అని అన్నారు. నాడు వారు చేసిన త్యాగాలకు ముస్లిం సోదరులందరూ కూడా బక్రీద్ రోజు పొట్టేలు గాని, మేకపోతు గాని కుర్బానీ చేసి మూడు భాగాలు చేసి ఒక భాగము పేదవారికి, రెండవ భాగము బంధువులకి, మూడో భాగం కుర్బానీ ఇచ్చినా వారు ఉంచుకోవడం జరుగుతుందని తెలిపారు. త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ ముస్లింలకు ఎంతో ప్రత్యేకమైనదని. ఈ పండుగను కుర్బానీ పండుగ లేదా ఈద్ అల్ అదా అని కూడా పిలుస్తారని తెలిపారు. రంజాన్ తర్వాత వచ్చే ఇస్లామిక్ క్యాలెండర్ లో ముఖ్యమైన నెలలో ఈ నెల ఒకటని. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో బక్రీద్ జరుపుకుంటారని తెలిపారు. నమాజ్ అనంతరం నిర్వహించిన ప్రార్థనలో మండల ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని.ఆ అల్లా ప్రతి ఒక్కరి కష్టాలను దూరం చేయాలని కోరటం జరిగిందని తెలిపారు. నమాజ్ అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు షేక్ సలీం,షేక్ షాజహాన్,ఎస్డి జిలాని, ఖాదర్, ఎస్డి అజీజ్,పఠాన్ మహబూబ్, జలీల్ పాషా, జాకీర్, పాహీం, తదితరులు పాల్గొన్నారు

## ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ వెల్ఫేర్ సంఘంపై సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాన్ని మానుకోండి

**- రైతన్నలే మాకు దేవుళ్ళు**





ఇల్లందు జూన్ 17 (నిజం న్యూస్)లిమేము ఎక్కడ కూడా రైతన్నలకు సరుకు అమ్మొద్దని అనలేదు జూన్ 17 ఇల్లందు మండలంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఫెర్టిలైజర్స్ షాప్ డీలర్స్ రైతులకు సరుకు అందజేయడమే ప్రధాన లక్ష్యంగా వ్యాపారం నిర్వహిస్తున్నామని ఇల్లందు ఫెర్టిలైజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరి నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఉంటేనే దేశం బాగుంటుందని అదే రైతు ఉంటేనే మేము బాగుంటామని అని అన్నారు. ఏ ఒక్క రైతుకి సరుకు ఇవ్వద్దని ఎక్కడ కూడా ఫెర్టిలైజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ షాప్ డీలర్స్ అనలేదు అన్నారు. మాపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ మమ్మల్ని ఇబ్బందులు గురిచేస్తున్నారు. కొంత మంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఎవరన్నా గతం లో జరిగిన పరిణామాలకు ఎవరన్నా డీలర్ మిత్రులు అభద్రతా భావానికి లోనయి అలాంటి పనులు చేస్తే వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుకుంటున్నాం. ఎన్నో ఏళ్ల నుండి ఇక్కడ మేము వ్యాపారం చేస్తున్నాం మీరు లేనిది మేము లేము మాకు రైతన్నలే దేవుళ్ళు. దయచేసి రైతన్నలందరూ మీరు అథరైజ్డ్ లైసెన్స్ ఉన్న డీలర్ మిత్రుల దగ్గర మాత్రమే విత్తనాలు పురుగుమందులు ఎరువులు కొనుగోలు చేయాలని ఫెర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా కోరుకుంటున్నాం.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సీపీ



రామగుండం జూన్ 17, (నిజం చెపుతాం) పెద్దపల్లి జిల్లా:రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని,బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి) శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్ వద్ద ఉన్న ఈద్గ ను సందర్శించి బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులకు సీపీ, బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ.... బక్రీద్ పండుగ సందర్భంగా మసీదులు,దర్గాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం కమీషనరేట్ ప్రజలంతా బక్రీద్ పండుగ సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకుంటున్నారు. భక్తికి, త్యాగానికి బక్రీద్ ప్రతీకగా నిలుస్తున్న బక్రీద్ పండుగ. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తున్నదన్నారు. సిపి వెంట గోదావరిఖని ఏసిపి ,ఎం రమేష్, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్ లు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- వేదిక పై ఒక్కటైన పూర్వ విద్యార్థులు మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకున్న విద్యార్థులు**





నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 16(నిజం న్యూస్ )ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు చిలిపి పనులు కష్టం సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంట ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం ఆనందం బాల్యం స్మృతులు కరచలనాలు చెమ్మగిల్లిన కళ్ళతో లింగ నాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో పాపయ్య పేట విశ్వ ప్రగతి గురుకుల విద్యాలయ ఆవరణం కోలాహలంగా మారింది, ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హెరీదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు, విశ్వ ప్రగతి గురుకుల విద్యాలయం 2009-10 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులూ ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది రెండు దశబ్దాల తరువాతా ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు ఉద్యోగాల్లో కొందరు సహధర్మచరినిలుగా కొందరు వివిధ స్థితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలం పులో ఆనాటి విద్యార్థులయిన కొంత మంది విద్యార్థులకు కలిగింది ఆలోచన, ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి ఈ సంధర్భంగా పూర్వ విద్యార్థులు అడిన ఆటలు పాటలు అలరించాయి వచ్చిన పూర్వ విద్యార్థులు గురుకుల విద్యాలయం ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు బొమ్మగాని రాజేష్, సురేందర్, రామ్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

**- ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఫక్రుద్దీన్**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 17(నిజం న్యూస్ ) త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు మైనారిటీ నాయకులు షేక్ ఫక్రుద్దీన్ శుభాకాంక్షలు తెలియ చేశారు.దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుంది అని వారు పేర్కొన్నారు.తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు.

## అత్యవసర వాహనాలు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ జి. చంద్రశేఖర్

**- రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా మేనేజర్.**




వెంకటాపురం నూగూరు జూన్/17 నిజం న్యూస్ ప్రతి నిధి.అత్యవసర వాహనాలు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ జి. చంద్రశేఖర్, మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటరు లో గల, అంబులెన్స్ లోని పలు రికార్డులు తనిఖీ చేసి, మెడికల్ ఎక్విప్మెంట్ మరియు మందులు ఆక్సిజన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని తెలియపరిచారు. వచ్చే వానాకాలంలో, రోగులను తగిన సమయాల్లో ఆసుపత్రులలో చేర్చాలని, ఈ కార్యక్రమంలో ఈయంటీ. వినోద్ కుమార్, పైలట్ రాదస్వామి సిబ్బంది ఉన్నారు.

## లీడ్ ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**- కాసుల రవికుమార్**

**- మరో గ్రంథాలయ ఉద్యమ యాత్ర నిర్వహిస్తున్న రవికుమార్ కు పలువురు అభినందన!**




నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 17(నిజం న్యూస్ )లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో ఇటీవల నర్సంపేట నుండి మరో గ్రంథాలయ ఉద్యమ యాత్రను ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేసిన గ్రంథాలయ ఉద్యమకర్త, సాహితీవేత్త కాసుల రవికుమార్, మంచికంటిని పలువురు మేధావులు, ఉపాధ్యాయులు అభినందించారు. మరో గ్రంథాలయం ఉద్యమ యాత్ర మొదటి దశ పూర్తయిన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ రేపటి తరం గొప్ప భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తూ, గ్రంథాలయాల వ్యాప్తికై ప్రయత్నిస్తున్న కాసుల రవికుమార్ , శోభారాణి దంపతులు ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రతి ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటయ్యేలా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా కాసుల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఒక గ్రంథాలయం, ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం, ప్రతి పాఠశాలలో ఒక గ్రంథాలయం ఉండేలా కృషి చేయాలని అన్నారు. కాసుల రవికుమార్ మరియు మంచి కంటి నిర్వహించిన యాత్రలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న ఐదేళ్లలో తమ సమయాన్ని గ్రంథాలయ ఉద్యమానికి కేటాయించనున్నట్లు, ప్రభుత్వం, ప్రజలు గ్రంథాలయాల అభివృద్ధికై పాటుపడాల్సిన ఆవశ్యకతను తెలుపనున్నారు. ఒక మంచి లక్ష్యం కోసం జరుగుతున్న ఈ ప్రయత్నంలో తమకు సహకరిస్తున్న పత్రికామిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీజుల సాగర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు రఘుపతి, నరసింహ, శ్రీనివాస్, పిట్టల సురేందర్, శివ, ఇసాక్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## మల్యాల భూదాన్ భూములను మాదిగలకు ఇవ్వాలి

- **మల్యాల లో మాదిగల భూములను ఆక్రమించిన వారిని వదిలిపెట్టము.**
- **భూ రికార్డులో అవినీతికి పాల్పడిన అధికారుల మీద చర్యలు తీసుకోవాలి.**
- **లబ్ధిదారులకు న్యాయం చేయాలి.**
- **భూ కబ్జాలకు పాల్పడుతున్న బేత నర్సిరెడ్డి, ఖమ్మం, ఆర్టీసీ ఉప్పలయ్య, మహబూబాబాద్,**
- **రాజా రామ్ ల మీద జిల్లా పాలనాధికారి చర్యలు తీసుకోవాలి.**
- **గుగ్గిల్ల పీరయ్య మాదిగ,**
- **ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దుపెల్లి అనిల్ కుమార్ మాదిగ, ఎమ్మార్ఎస్పి రాష్ట్ర కార్యదర్శి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 17, (నిజం న్యూస్) 1959-60 సంవత్సరంలో ఉన్నటువంటి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ ఉద్యమం ద్వారా మల్యాల గ్రామంలోని నిరుపేదలైన మాదిగలకు 60 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. ఈ భూమి మాదిగలు సాగు చేసుకుంటున్న సందర్భంగా పానిక ంగా గ్రామములో ఉన్నటువంటి బీసీ కులాలు మాదిగలను భూమి మీదికి రాకుండా ఆక్రమించారు..మహబూబాబాద్ నియోజకవర్గంలో ని మల్యాల గ్రామ రెవెన్యూ పరిధిలో నీ ధామ్య తండ గ్రామ పంచాయతీ శివార్లో ఉన్న భూమి సర్వే నెంబర్స్ 392, 394, 395, 396, 398, లలో ఈ భూమినీ మాదిగలు సాగు చేసుకుంటున్న సందర్భంగా స్థానికంగా గ్రామంలో ఉన్నటువంటి బిసి కులాలు మాదిగలను భూమి మీదకు రాకుండా ఆక్రమించి 1960 నుండి 2020 వరకు లబ్ధిదారుల పేరు మీద అడంగల్ పహాని లోఉన్నవి. ఈ భూ సమస్య మీద మాదిగలు 1999లో ఎమ్మెల్యే గా ఉన్నటువంటి శ్రీరాం భద్రయ్య కి విన్నవించుకోగా సమస్య పరిష్కారం చేస్తా అని చెప్పి ఎమ్మెల్యే 30 ఎకరాల్లో ఆక్రమించి తోట వేసుకోవడం జరిగింది. ఎదురు తిరిగిన మాదిగలను చంపుతామని బెదిరించారు. 2020 సంవత్సరంలో తెలంగాణ నూతన పట్ట పాసుపుస్తకాలు జారి చేసే క్రమంలో మాదిగల పేరు మీద ఉన్నటువంటి భూదాన్ భూముల రికార్డులను మహబూబాబాద్ తహసిల్దార్ తారుమారు చేసి ఇతర కులస్థుల మీద పట్టాలు చేయడం జరిగింది. ఈ భూదాన్ భూములు ఇప్పుడు రియల్ ఎస్టేట్ భూములుగా మారుతున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఆక్రమించిప్లాట్స్అమ్ముతున్నారు. వారసత్వంగా మాదిగలకు చెందాల్సిన భూమిని ఆక్రమించిన వారి మీద అలాగే అక్రమ పట్టాలు చేయడంలో సహకరించిన ప్రభుత్వ అధికారుల మీద ప్రభుత్వం విచారణ జరిపి న్యాయం చేయాలి ,అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా తిరిగి భూములను మాదిగలకు అప్పచెప్పలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాగంటి రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్మహబూబాబాద్జిల్అధ్యక్షులు. ఇరుగు రవి మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,కందిపాటి భిక్షపతి మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకుడు,గుగ్గిల్ల నవీన్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకుడు,విష్ణు మాదిగ,నాగేంద్ర బాబు మాదిగ ,గురు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సు కోసమే పోలీసులు



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి. జూన్ 17, (నిజం న్యూస్) పోలీస్ స్టేషన్ కు పుట్టెడు కష్టంతో న్యాయం చేయమని వచ్చిన వారికీ న్యాయం తో పాటు ప్రేమగా అక్కున చేర్చుకొని మేమున్నామంటూ ధైర్యం నింపి భరోసా కల్పించడం లో మహబూబాబాద్ జిల్లా పోలీసులు ముందుంటారు..అందుకు ఉదాహరణ సోమవారం నర్సింహుళపేట పోలీస్ స్టేషన్ లో జగిరిన ఈ సంఘటన. శాంతి భద్రతలు పరిరక్షించి ప్రజలకు సేవ చేయడమే కాదు ప్రేమగా అక్కున చేర్చుకొని గాయపడిన శరీరానికి ప్రధమ చికిత్స చేయడం కూడా తెలుసు అని నిరూపించిన మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణ.జాటోత్ పూల్ సింగ్ ( 60) వస్రం తండా గ్రామం, నర్సింహులపేట మండలం లోని . తన పొలం హద్దుల విషయం లో ఒక వ్యక్తితో గొడవ జరిగి కాలు కి గాయమై నర్సింహులపేట పోలీస్ స్టేషన్ కు న్యాయం చేయమని ఫిర్యాదు ఇవ్వడానికి రాగ కాలుకి గాయం అయ్యి రక్తస్రవం అవుతున్నది. ఇది గమనించిన హెడ్ కాన్స్టేబుల్ కృష్ణ పోలీస్ స్టేషన్ లో అందుబాటులో ఉన్న మెడికల్ కిట్ నుండి గాయానికి కావాల్సినవి తీసి బాధితునికి వెంటనే ప్రధమ చికిత్స చేసి ఫిర్యాదు స్వీకరించి ధైర్యం చెప్పి హాస్పిటల్ కు పంపించడం జరిగింది. కృష్ణ చేసిన పనిని చూసి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్.ఐ సతీష్ అభినందించారు.

## సింగరేణి లో పదవి విరమణ చేసిన కార్మికులకు పెన్షన్ పెంచాలని వినతి







రామగుండం జూన్ 17, (నిజం చెపుతాం) బొగ్గు పెన్షన్ దారుల భేటి లో పాల్గొని వారి సమస్యల పై చర్చించిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ సింగరేణి కార్మిక సంఘ నాయకులతో బొగ్గు పెన్షన్ దారుల భేటి సోమవారం నాడు, సింగరేణి భవన్ హైద్రాబాద్ లో సింగరేణి భవన్ లో ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్. ఏ ఐ యు టి సి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ,తో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై చర్చించడం జరిగింది. వీటిలో ముఖ్యమైన కోల్ మైన్స్ పెన్షన్ పెంచాలని, చమురు సంస్థల్లో విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చినట్లుగా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని, కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెడికేర్ స్కీం(సీపీఆర్ ఎస్) ప్రస్తుతం ఎనిమిది లక్షల పరిమితి నేటి వైద్య సేవలకు సరి పోవుట లేదు. కావున నేటి ధరలతో అనుగుణంగా మెడికల్ పరిమితి పెంచి ఆదుకోవాలని, హైద్రాబాద్ లో నెల వారి మందులు ఇచ్చే ఏర్పాటు చేయాలని, గత రెండు నెలల క్రితం జరిగిన సీపీఆర్ ఎస్ ట్రస్టు బోర్డ్ సమావేశం లో జరిగిన నిర్ణయాలను అమలు పరచాలని, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కోల్ మైన్స్ పెన్షన్ చట్టం సవరించి బొగ్గు పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ద్వారా కేంద్ర ప్రభుత్వం లేఖ వ్రాసి, అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొని రావాలని, అతి తక్కువ కోల్ మైన్స్ పెన్షన్ పొందుతున్న వారికి కూడా ఆసరా పెన్షన్ ఇవ్వాలని, వినతి పత్రం సమర్పించారు. ఇందుకు స్పందించిన కార్మిక సంఘ నాయకులు త్వరలో కేంద్ర, రాష్ట్ర మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పై నివేదిక ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండం రాజ్ రామచందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్, కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఆర్.సి రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎం.బాబురావు, మాజీ డైరెక్టర్ జె.వి.దత్తాత్రేయులు,నర్సింగ్ రావు,జి.కనకయ్య, పూర్ణ ప్రకాష్, సాయిరాం గౌడ్, వెంకట రమణ, మాధవ రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, మోట పలుకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

**- జాబ్ మేళా లో 58 కంపెనీలు పాల్గొంటాయి**

**- మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**



మంగపేట, (ములుగు), జూన్ 17 (నిజం న్యూస్)గ్రామీణ ప్రాంతాలలో ఉండే నిరుద్యోగ యువతీ యువకులు ఈ నేల 19న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ములుగు మండలం లోని ఇంచేర్ల గ్రామములోని ఎంఆర్ గార్డెన్ లో 58 కంపెనీలు విప్రో, ముథ్ డ్ గ్రూప్స్,అపోలో ఫార్మసీ,వరుణ్ మోటార్స్,నెక్సా మోటార్స్, ఆక్సస్ బ్యాంక్వెట్రో సాఫ్టెక్ సొల్యూషన్ మేడ్ ప్లస్, ఎగ్జిట్ ఐ సొల్యూషన్,సేవన్ టెక్ ఐటి సొల్యూషన్ శ్రీ చైతన్య విద్య సంస్థలు వంటి 58 కంపెనీలు మెగాజాబ్ మేళా లో పాల్గొంటాయి విద్యార్హతలు 7వ తరగతి నుండి డిగ్రీ తో పాటు వృత్తి విద్య కోర్సులు చేసిన వారికి వారి,వారి విద్య అర్హత ను బట్టి ఇంటర్వ్యూ నిర్వహించి వెంటనే ఉద్యోగాల్లో చేర్చుకోవడం జరుగుతుంది అని కావున ములుగు నియోజక వర్గం మరియు జిల్లా లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని యువతి యువకులు పిలుపునిచ్చిన సీతక్క..

## నీట్ పరీక్ష పేపర్ అవకతవకాలపై విచారణ జరిపించాలి

**- విద్యార్థులకు న్యాయం చేయాలి**

**- ఏఐఎఫ్డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్లి**



చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 17( నిజం న్యూస్ ) స్థానిక చెన్నారావుపేట మండల కేంద్రంలో (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య)ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ పాల్గొని మాట్లాడుతూ యూజీ ప్రవేశ పరీక్ష తీరుపై కేంద్ర ప్రభుత్వం లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడేశారని ఓవైపు మార్కుల గందరగోళం మరోవైపు పేపర్ లీకేజీలు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని అన్నారు పేపర్ లీకేజీలు చేస్తున్న వారిపై విచారణ చేపట్టి బాధితులను వెంటనే శిక్షించాలని కష్టపడి చదివిన విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరంగా ఉందని అన్నారు కష్టపడి చదివే తమ పిల్లలు డాక్టర్ కావాలని కలలు కన్న తల్లిదండ్రుల కల ఆశలపై గందరగోళంగా మారింది అని అన్నారు నీట్ పరీక్ష వ్యవహారం నీళ్లు చల్లినట్టుగా ఉందని మండిపడ్డారు బీహార్ గుజరాత్ లో పేపర్ లీకేజీ అంటూ వార్త ప్రసారాలు అవుతున్న ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు ఎప్పుడు లేని విధంగా నీట్ ఎగ్జామ్ లో ఏకంగా 67 మంది కి ఫస్ట్ ర్యాంకు రావడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు .ఒకే సెంటర్ నుంచి 8 మంది విద్యార్థులు ఏకంగా 720 మార్కులు సాధించడం చూస్తే పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థం అవుతుందా అని అన్నారు ఒకే సెంటర్లో ఎంతమంది విద్యార్థులు పెద్ద మొత్తంలో మార్కులు రావడం ఎలా సాధ్యమని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని ఈ ఘటనకు కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**- బాధిత కుటుంబాలను పరామర్శించిన యువనేత ధనసరి సూర్య**



మంగపేట,జూన్,17(నిజం న్యూస్) ధనసరి అనసూయ సీతక్క , జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మంగపేట మండల కమలాపురం గ్రామానికి చెందిన కట్ల కొమరయ్య గత కొద్దీకాలం గా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా వారి ఇంటి వద్దకు వెళ్లి అయన ఆరోగ్య పరిస్థితి నీ తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి 20000 వేల రూపాయలు, యాభై కేజీల బియ్యనీ అందించిన యువ నాయకుడు సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య .అదే గ్రామానికి చెందిన గందాల రాణి ఇటీవలే పాము కాటుతో స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..అదేవిధంగా వడ్డెర కాలనీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సమ్మయ్యకి ప్రమాదవశాత్తు కాలు విరుగగా అయన ను పరామర్శించారు ఈ కార్యక్రమం లో జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, సీతక్క యువసేన మండల అధ్యక్షులు సిద్దబత్తుల జగదీశ్, జిల్లా సీనియర్ నాయకులు చింత పున్నారావ్, వేమా రవి, ఐరెడ్డి సంబరెడ్డి, బట్టర్శెట్టి గౌతమ్, నిమ్మల రాంబాబు, చలపతి రావ్, తోట అశోక్, చింత సతీష్, సుధాకర్, వేమా సమ్మరావ్, ఫార్విన్, నిమ్మకాయల శ్రీను, పొలాసానా సరళ రాణి, ఇనురాల కవిత, అది రేణుక,గంగుల శ్రీను, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**- సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లింలు**




డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 17 నిజం న్యూస్ )బక్రీద్ పండుగ వేడుకలను మరిపెడ పట్ట ణ కేంద్రంలో ముస్లింలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు సోమవారం ఉదయాన్నే నూతన దుస్తులు ధరించి దగ్గర్లోని ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత గురువు మౌలానా బది ఉజ్జమా మాట్లాడుతూ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం ఆయన కుమారుడు ఇస్మాయిల్ చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ ను ఘనంగా చేసుకుంటుమన్నారు. దువా అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా మత్స్య పారిశ్రామిక అభివృద్ధి కో- పరేటివ్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ను కలిసిన రాష్ట్ర ముదిరాజ్ మహాసభ సంఘం నాయకులు



మహేశ్వరం, జూన్ 17 నిజం, న్యూస్ ప్రతినిధి: ఆల్ ఇండియా మత్స్య పారిశ్రామిక అభివృద్ధి కో-పరేటివ్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ చినంగి వెంకటేష్ ముదిరాజును ఆదివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కరోల్ల చంద్రయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా మత్స్య పారిశ్రామిక అభివృద్ధి కో-పరేటివ్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ చిన్నంగి వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ సంఘం నాయకులు మత్స్య పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేస్తూ అభివృద్ధి దిశలో పయనించే విధంగా అందరూ ముందుండాలని ఆయన సూచించారు. మత్స్య పారిశ్రామిక అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. సంఘమాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది డి ఎల్ పాండు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దొడ్ల మల్లికార్జున ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ లింగం సురేష్, ఫిషరీస్ డైరెక్టర్ కుక్కల కృష్ణ ముదిరాజ్, నీరటి రాజు ముదిరాజ్ జెడ్పిటిసి, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు





మహేశ్వరం, జూన్ 17 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గంలో సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ పండుగను రాజకీయాలకతీతంగా ఘనంగా నిర్వహించుకున్నారు. నియోజకవర్గంలోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సరూర్ నగర్ ఈద్గా మైదానంలో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు సరూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీస్ అధికారులను బక్రీద్ పండుగ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేర బాలన్న బాలకిషన్, సరూర్ న గర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిన శంకర్ యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు నల్లంకి ధనరాజ్ గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, పెద్ద మజీద్ కమిటీ సభ్యులు సాజిద్, మమ్మద్ జహీర్, కరీం,ఆసిఫ్, షౌకత్, సలీం, ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య, ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏసిపి నవీన్ రెడ్డి, సరూర్ న గర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు గణేష్ బాబు, మాధవరావు, శ్రీనివాసరావు, సునీల్ రెడ్డి ల ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



మహేశ్వరం, జూన్ 17 నిజం, న్యూస్ ప్రతినిధి:దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆర్కే పురం డివిజన్ లోని సౌభాగ్యపురం కాలనీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేవస్థాన కమిటీ సభ్యులు ఆమెకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దైవ సన్నిధిలో గడపాలని ఆమె సూచించారు. నేటి సమాజంలో దైవ మార్గాన్ని అనుసరిస్తే మంచి ఆలోచనలు ఉద్భవిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా బక్రీద్ పండుగ



మాడ్గుల జూన్ 17 (నిజం చెపుతాం):త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను మాడ్గుల మండలంలోని పాత బ్రాహ్మణపల్లిలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖాసిం,కరీం,మదర్,కాజా, మైనుద్దీన్,షర్ఫదిన్,రుక్మదిన్,బాబా, షరీఫ్,జహంగీర్,రహీం తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీల చేర్మెన్

# పదవి దక్కేది ఎవరికో....?

- జువ్వాడి ఆశీస్సులు ఎవరిపైనో...?




జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 17(నిజం చెపుతాం): పార్లమెంట్ ఎన్నికల ముగిశాయి.రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నామినేటెడ్ పదువులు భర్తీ చేసే ఆలోచనలో ఉన్నట్టు వినికిడి జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో జోరుగా మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం పై కన్నేసిన కాంగ్రెస్ సీనియర్ నేతలు నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆశీస్సులు ఎవరిపైన ఉన్నాయో అని నియోజకవర్గ ప్రజలలో చర్చ జరుగుతుంది.కోరుట్ల నియోజక వర్గం లో నాలుగు మండలాలు ఉండగా కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జనరల్ కావడంతో కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ నేత పెరమండ్ల సత్యనారాయణ గౌడ్, నాగునూరి గంగాధర్ గౌడ్, ఎడమల్ల మురళీధర్ రెడ్డి, అవునూరి కాశిరెడ్డి, సందిరెడ్డి తిరుపతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఆశిస్తున్నట్టు వినికిడి.అయితే కొంతం రాజం గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా,కోరుట్ల మండల అధ్యక్షుడిగా, కోరుట్ల జడ్పీటీసీ చేసిన అనుభవం ఉండగా జువ్వాడి రత్నాకర్ హయం నుండి జువ్వాడి నర్సింగరావు వరకు పార్టీని విడక 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నాడు. పార్టీకి సేవ చేస్తూ ముఖ్య నేతల మన్ననలు అందుకున్నాడు.అందుకే కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కొంతం రాజంకే ఇవ్వడానికి జువ్వడి నర్సింగ రావు మొగ్గుచూపుతాడు అని కాంగ్రెస్ శ్రేణులు పట్టణ ప్రజలు అనుకుంటున్నారు. నియోజకవర్గంలో మేట్ పల్లి పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనరల్ కాగా చైర్మన్ పదవి పై సీనియర్ కాంగ్రెస్ నాయకులతో పాటు మండల నాయకులు ఎంతో ఆశతో ఉన్నట్టు వినికిడి సీనియర్ నాయకుల వివరాలలోకి వెళితే సీనియర్ నాయకుడు బెజ్జరపు శ్రీనివాస్ గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీకి సేవ చేస్తూ వైద్యుడిగా వైద్య శిబిరాలు నిర్వహించి కొన్ని సంవత్సరాలు మెట్పల్లి పట్టణ ప్రెసిడెంట్ గా కొని సాగారు ఆయన కూడా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రేసులో ఉన్నట్టు తెలుస్తుంది. గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్గా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి మళ్ళీ చైర్మన్ పదవి కావాలని అంటున్నట్టు వినికిడి. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా జట్టి లింగం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై ఆశతో ఉన్నట్టు విశ్వాసనీయ సమాచారం. మల్లాపూర్ మండల మార్కెట్ కమిటీ ఎస్సీ రిజర్వేషన్ కాగా కాంగ్రెస్ మండల ఎస్సీ అధ్యక్షుడు బొల్లె నర్సయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా రత్నాకర్ రావు హయాం నుండి ఇప్పటి నర్సింగరావు హయం వరకు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎనలేని సేవ చేస్తూ మల్లాపూర్ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న బొల్లె నర్సయ్య మల్లాపూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇస్తారని జువ్వాడి ఆశీస్సులు బొల్లె నర్సయ్య పై ఉన్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లి నర్సయ్య కే దక్కుతుందని విశ్వసనీయ సమాచారం. ఇబ్రహీంపట్నం మండల మార్కెట్ కమిటీ జనరల్ కాగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ధండి నర్సక్క, జాగిరం రాజులు చైర్మన్ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. రానున్న రోజులలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి సీనియర్ నాయకులలో ఎవరిని వరిస్తుందో జువ్వాడి ఆశీస్సులు ఎవరి వైపు ఉన్నాయో వేచి చూడాలి మరి.

## మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ తరగతులను ప్రారంభించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 17,( నిజం న్యూస్ ) సోమవారం ఓల్డ్ రామంతపూర్ లోని అంబేద్కర్ కమిటీ హాల్ లో ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు స్వసక్తితో ముందుకెళ్లాలని ఈ యొక్క కుట్టు మిషన్ నేర్చుకోవడం వల్ల మహిళలకు ఎంతో ఉపయోగకరంగాను వాళ్లు ఎవరిపై ఆధారపడకుండా సొంతంగా పనిచేసుకుంటూ డబ్బులు సంపాదించొచ్చు అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు ఈ సందర్భంగా అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసినందుకు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమం వనిత జీవన్ సంస్థ వాళ్ళ ఆధ్వర్యంలో ఆకుల సుభాషిని నేతృత్వంలో ఈ యొక్క కుట్టు మిషన్ నేర్పించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జంగయ్య, బొడ్డుపల్లి ఆనంద్, కొంగర శ్రీనివాస్, అల్లాడి నిరంజన్ గౌడ్, రాపోలు శ్రీనివాస్, దప్పు అంజయ్య, మల్లికార్జున్, ట్రైనింగ్ టీచర్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు,

## సక్కుబాయి పార్టీవ దేహానికి నివాళులు అర్పించిన బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 17,( నిజం న్యూస్) బీరప్ప గడ్డకు చెందిన శంకర్, శ్రీనివాస్ ల అమ్మ సక్కుబాయి సోమవారం ఉదయం స్వర్గస్తులైనారు . బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సక్కుబాయి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించడం జరిగింది.

## వ్యక్తి ప్రాణం తీసిన పాడు అలవాటు



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 17, (నిజం చెబుతాం): -మద్యానికి బానిసై వ్యక్తి మృతి చెందిన ఘటన మోపాల్ మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. మోపాల్ మండలం మంచిప్ప గ్రామానికి చెందిన బొర్రి లక్మన్(38) వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసైన లక్మన్ ఆదివారం మండల శివారులో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకున్నా ముస్లిం సోదరులు



వెల్గటూర్ జూన్ 17(నిజం చేపుతాం ) వెల్గటూర్ మండలంలోని శాఖపూర్ గ్రామంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి అల్లా దయతో ప్రజలందరూ ఎల్లవేళలా సుఖ సంతోషలతో ఉండాలని కోరుకుంటున్నారు. అనంతరం అలాయి బాలాయి తో ప్రార్థన పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజిద్ కమిటి అధ్యక్షులు ఖాజామియా, రహీం, రాయబోస్, అబ్దుల్లా,ఇమామ్,లతీఫ్,జలీల్ హకీమ్,హనీఫ్, నజీర్,నాభి, రఫీ,సదుల్ల,అఫ్సర్, ముస్తఫా,షారుక్, అజీద్, సమీర్,సోహెల్, అస్లాం, అరహన్,రజాక్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

## బాసర అమ్మ వారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్య





బాసర, జూన్ 17( నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా చదువుల తల్లి బాసర సరస్వతి అమ్మ వారి క్షేత్రంలో సోమవారం పరమ పూజ్య శ్రీ శ్రీ గురు మావులి ఆధ్వర్యంలో నిర్వహించిన సరస్వతి మాత పూజ సంస్కార్ సమ్మెళన కార్యక్రమనికి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మరియు మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ రావ్ చౌహాన్, పలుగుట్ట మహారాజ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విదార్థుల అపూర్వ సమ్మెళనం

జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 17(నిజం చెపుతాం) :కోరుట్ల పట్టణంలోని డిగ్రీ కళాశాలలో 2003-2006 డిగ్రీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మెళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటలాడుతూ...పాటలుపాడుతూ ఉల్లాసంగా గడిపారు. అనంతరం తమ బాల్యంలో జరిగిన ఆ పాతమధురాలను నెమరేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 2003-2006 డిగ్రీ విద్యార్థులు,ఉపాధ్యాయులు ప్రస్తుత ప్రిన్సిపల్ నీలి వాసవి,వైస్ ప్రిన్సిపల్ బోర్ల నరేష్,అధ్యాపకులు చంద్రశేఖర్,క్యాతం వెంకన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మాడ్గుల జూన్ 17 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం కొత్త బ్రాహ్మణపల్లిలోని పునీత గైతాన్ ఉన్నత పాఠశాల 1998- 99 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వపు విద్యార్థిని,విద్యార్థులు సోమవారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు విద్యార్థిని విద్యార్థులు పూర్వం చదువుకున్న పాఠశాలకు చేరుకొని గత అనుభవాలను ఒకరికొకరు చర్చించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చదువుకున్న పాఠశాలలో స్నేహితులతో గడపడం ఆనందంగా ఉందని పాఠశాల పూర్వపు విద్యార్థిని,విద్యార్థులు తెలిపారు. అనంతరం చదువు నేర్పిన గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఫాదర్ బాలరాజు, ఉపాధ్యాయులు నరసింహ చారి, బాలశౌరి,జగన్నాథం,చంద్రారెడ్డి విద్యార్థిని,విద్యార్థులు స్వప్న, రజిని,మంజుల, విజయలక్ష్మి, సుజాత,సత్యం గౌడ్, మహేందర్,ప్రభాకర్,రమణ రెడ్డి, జైపాల్ రెడ్డి,వరప్రసాద్,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం నాయకుని పై దాడి

- మెదక్ లో జరిగిన ముస్లింల నిరంకుశ అహంకార దాడిని ఖండిస్తూ తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతున్న హిందుత్వ వాదిని పరామర్శించిన రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు మహేందర్ శేర్లింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి(నిజాం న్యూస్ ):-గోవధ నిషేధం గో సంరక్షణే మన సంరక్షణ అని ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చిన గాని ఎక్కడో ఒకచోట రోజు గోవధ జరుగుతూనే ఉంది రారన్న బక్రీద్ సందర్భంగా గోవధ జరుగొద్దని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వ్యక్తిపై కక్ష సాధింపుగా మెదక్ ముస్లింలు ఎదురుదాడి చేసి కత్తిపోట్లు పొడచగా అక్కడికక్కడ స్పృహ కోల్పోయి గాయాలపాలై చికిత్స పొందుతున్న బీజేవైఎం నాయకుడ్ని స్థానిక కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పలువురు బిజెపివై నాయకులు ఈరోజు మియాపూర్ పద్మావతి హాస్పిటల్ కు వెళ్లి చికిత్స పొందుతున్నటువంటి వ్యక్తిని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ ఎవరైతే ఎదురుదాడికి పాల్పడి,ధర్మం కోసం న్యాయం కోసం పాల్పడుతున్న యువకునిపై కత్తులతో దాడి చేసి చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుంటున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మెదక్ డిసిపి ని సిఐ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కుమార్ యాదవ్,అమర్ యాదవ్,మహేష్,మాణిక్ రావు,శ్రీధర్ గౌడ్ ఆకుల లక్ష్మణ్ ,జితేందర్,గణేష్ ముదిరాజ్, పవన్ యాదవ్ ,కోమల్,ప్రియాంక మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆఫీస్ బాయ్ చిన్నారుల చదువులకు లయన్స్ క్లబ్ చేయూత




శేరిలింగంపల్లి(నిజాం న్యూస్ ):-తమ లయన్స్ క్లబ్ ద్వారా పేద కుటుంబాలకు చేయూత అందిస్తామని లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ వ్యవస్థపక ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్ తెలిపారు. సోమావారం మాదాపూర్ ప్రాంతంలో ఒక కార్యాలయంలో ఆఫీస్ బాయ్ విధులు నిర్వహిస్తున్న చారి కుటుంబానికి చెందిన పిల్లలు శ్రీనిఖిత 8 వ తరగతి,నవ సాయి 5 వ తరగతి స్థానికంగా విద్యాను అభ్యసిస్తున్నారు. చదువుల నిమిత్తం లయన్స్ క్లబ్ హోప్ రూ 30 వేల రూపాయల చేయూత అందించింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హోప్ వ్యవస్థపక ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్, లయన్స్ సభ్యులు సోమ నాగరాజు,ఘాలి కృష్ణ, మధుసుధన్ రెడ్డి,రెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



మహేశ్వరం, జూన్ 17 నిజం, న్యూస్ ప్రతినిధి: ఒక యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పహడి షరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుక్కు కూడా శ్రీరాంనగర్ కాలనీలో నివాసం ఉండే జగన్ కుటుంబ సభ్యులతో కలిసి ఒక కుమారుడు ఇద్దరు పిల్లలతో కలిసి టిఫిన్ సెంటర్ నడుపుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. అతని కూతురు వందన వయసు 22 సంవత్సరాలు. పాలమూరు యూనివర్సిటీలో రెండవ సంవత్సరం చదువుకుంటూ హాస్టల్లో ఉంటుంది. ఆమె పరీక్షలు రాస్తున్నందున తల్లిదండ్రుల ఇంటికి ఈనెల 8న తుక్కుగూడకు చేరుకుంది. జూన్ 16న యూపీఎస్సీ పరీక్ష రాయడానికి ఆటోలో మెహిదిపట్నం వెళ్ళింది. కూతురు రాకపోవడానికి గమనించి ఆమె ఫోన్ నెంబర్లను సంప్రదించగా సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. ఇరుగు, పొ రుగున బంధువుల ఇండ్లలో ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. గుండ్రని మొఖం, ఎత్తు 5 అడుగులు ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బావ బామ్మర్ది ఘర్షణలో బామ్మర్ది మృతి



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 17 నిజం న్యూస్మరిపెడ మండలం దంటా కుంట తండా గ్రామ పంచాయతీకీ చెందిన గుగులోత్. లక్ష్మి తన భర్త గుగులోత్.మంత్రి ఇద్దరు గొడవ పడుతుండగా అట్టి విషయం, గుగులోత్.లక్ష్మి తన అన్నదమ్ములకు అయినా గుగులోతూ మురళి .బొద్య మరియు గుగులోతూ పాండుకు తెలియజేయగా, వాళ్ళు తన తండా వెంకీట్యా తండా నుంచి దంట కుంటా తండకు వచ్చి మంత్రిని, మందలిస్తుండగా ఈ క్రమంలో గుగులోత్.మంత్రి తండ్రి లాల్యా,40 సంవత్సరాలు, లంబాడ, వ్యవసాయం, దుబ్బ తండా దంట కుంట తండా (నిందితుడు), లక్ష్మీ పెదనాన్న కొడుకు అయిన గుగులోత్. పాండు తండ్రి బావ్ సింగ్, 35 సంవత్సరాలు, లంబాడ, వ్యవసాయం, గ్రామం. వెంకట్య తండా,(మృతుడు) అను అతన్ని కర్రతో తల పై కొట్టగా బలమైన గాయం కాగా, అతన్ని చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తీసుకెళ్లి అక్కడినుండి హైదరాబాద్ తీసుకెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయినాడు. ఇట్టి విషయం పై మృతుని బార్య భూక్య.మంగా దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీస్ లు తెలిపారు

## నిధులు మంజూరై ఎనిమిది నెలలు గడుస్తున్నా ప్రారంభం కానీ రోడ్డు నిర్మాణ పనులు

చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 17(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండలం జల్లి గ్రామ మహిళలు ప్రతి సంవత్సరం బతుకమ్మ ఆడడం కోసం వెళ్తుంటే రోడ్లు బురదమయమై ఇబ్బంది పడుతున్నారు. అదే రోడ్డులో స్మశాన వాటిక ,ముస్లింల కబరిస్తాన్ ఉంది. బతుకమ్మ సమయంలో మహిళలు, ఎవరైనా చనిపోయినప్పుడు స్మశాన వాటికకు వెళ్తుంటే వర్షాకాలంలో రోడ్డు బురద మాయమై గ్రామస్తులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన స్పందించి పి ఆర్ ప్రధాన రోడ్డు నుంచి బతుకమ్మ ఆట స్థలం వరకు 2023 24 ఆర్థిక సంవత్సర ఎఫ్ డి ఆర్ నిధుల నుంచి రూపాయలు 50 లక్షలు గత సంవత్సరం అక్టోబర్ లో నిధులు మంజూరు చేయించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇంకా పనులు ప్రారంభం కాలేదు. కాంట్రాక్టు చేజిక్కించుకున్న ఎం ఎం ఎల్ గౌతమ్ కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్ను అడుగగా అక్టోబర్ 9 2023 సంవత్సరంల అగ్రిమెంట్ జరిగింది అని ఎలక్షన్ కోడ్ కారణంగా పనులు చేయలేకపోయామని ఆ తర్వాత నూతన ప్రభుత్వం ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులు స్పందించకపోవడంతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టా లేకపోయినట్లు తెలిపారు .కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని జక్క అశోక్ యాదవ్ మాజీ ఎంపీపీ, బి ఆర్ ఎస్ మండల నాయకులు, గ్రామ ప్రజలు కోరుచున్నారు

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ



మహబూబా బాద్ జిల్లా ప్రతినిధి. జూన్ 17,( నిజం న్యూస్)బిస్వార్థం, అసూయ, రాగద్వేషాలు లేని త్యాగనిరతినిబితెలిపేది బక్రీద్ ముఖ్య ఉద్దేశంబిఅన్ని గుణాల కన్నా దాణగుణమే ఉత్తమంబికుల మతాలు లేని, హిందూ ముస్లిం అని తేడా లేదు. ఆ లింగం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ తమ సంతోషాలను వ్యక్తం చేస్తూ మహబూబాబాద్ పట్టణం లో ని ముస్లిం సోదరులు బక్రీద్ ను సంతోషంగా జరుపుకున్నారు.

## కనబడుటలేదు



రామగుండం జూన్ 17 (నిజం చెపుతాం) పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని,8వ కాలనీ, సంతోష్ నగర్ కు చెందిన బల్ల స్వామి, 68 సంవత్సరాలు అనునతడు తేదీ 16-6-2024 రోజుల మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లిపోయినాడు. ఇతనికి గత కొద్ది కాలంగా మతిస్థిమితం సరిగా ఉండడం లేదు స్వామి ఇంటిలో నుండి వెళ్ళినప్పుడు బ్లూ కలర్ ఫుల్ షర్ట్ ముదురు గోధుమ రంగు డబ్బాల లుంగి కట్టుకున్నాడు. అతని కొడుకు బల్ల రాజమౌళి ఫిర్యాదు మేరకు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ వారు కేసు నమోదు చేశారు. ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే ఈ క్రింది నెంబర్లకు తెలుపగలరు.

**సీఐ గోదావరిఖని టూ టౌన్- 8712656520**

**ఎస్సై గోదావరి ఖని టూ టౌన్-8712575516**

## బక్రీద్ సందర్భంగా మధీనా మసీద్ లో ప్రత్యేక ప్రార్ధనలు



తంగళ్లపల్లి, జూన్17,(నిజం చెపుతా%శీ%) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం కేంద్రంలో బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులందరు కలిసి మధీన మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో కుల, మత భేదం లేకుండా హిందూ, ముస్లిం భాయి భాయి లాగా ఉండి శాంతిని నెలకొల్పే విధంగా ఉండాలని, ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ హమీద్, మౌలానా, అక్రమ్ రాజా, ఇమామ్, జానీ, గౌస్ ఉద్దీన్, సలీం, కాసిం, హైదర్, బాబా, మహమూద్, ఇమామ్, ఖలీద్, మహమ్మద్ అల్లా బక్ష బాబా అమీర్ ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన మైనర్ బాలిక హత్యపై" మంత్రి శ్రీధర్ బాబు వినతి పత్రం

**- లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్, ప్రతినిధులు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, జూన్ 17, (నిజం న్యూస్)డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండల %శీ% ఎల్లంపేట లక్ష్మానాయక్ తండా నివాసి నరేష్ ,శారద దంపతుల కుమార్తె మైనర్ గిరిజన బాలిక బానోతు వసంత భాయి (12) ఆదృశ్యం హత్యపై సమగ్ర విచారణ జరిపి నిధితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మంత్రి జడ్జిల్లా శ్రీధర్ బాబును కలిసి విజ్ఞాపన పత్రం సమర్పించిన రాష్ట్ర లంబాడీల ఐక్యవేదిక ప్రతినిధులు.లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అధ్యర్యంలో మియాపూర్ నడిగడ్డ తండాలో బ్రతుకు దెరువుకు హైదరాబాద్ కు వలస వచ్చిన బానోత్ నరేష్, శారద దంపతుల కుమార్తె మైనర్ గిరిజన బాలిక బానోత్ వసంత బాయి (12) అదృశ్యం, హత్యపై సమగ్ర విచారణ జరిపి నిందితులను వెంటనే గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరిన లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర బృందం కలువగా.రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి నిందితులు ఎంతటివారైనా వెంటనే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు, తప్పకుండ బాధిత గిరిజన కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని హామి ఇచ్చారు.మంత్రి ని కలిసిన వారిలో లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త రమేష్ నాయక్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ రాజేశ్ నాయక్ , కిషన్ నాయక్, ప్రసాద్ బుక్య, అంగోత్ రాంబాబు, జాటోత్ సంజీవ్ నాయక్, ఇస్లావత్ శరత్ నాయక్, మూడవత్ రాజు నాయక్, అడే శంకర్ నాయక్, కృష్ణ కుమార్ రాథోడ్, బుక్యా రవి రాథోడ్, ధరవత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కి వినతి పత్రం అందజేత

**- యారన్ సబ్సిడీ సమస్యను మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఆది శ్రీనివాస్:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్17, (నిజం చెపుతా%శీ%)బతుకమ్మ చీరలకు సంబంధించి10 శాతం యారన్ సబ్సిడీ తగ్గింపు, యారన్ సబ్సిడీ అందించడంలో జరుగుతున్న జాప్యం విషయంపై సోమవారము టెక్స్ టైల్ పార్క్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని వేములవాడ లోని వారి ఇంటి వద్ద కలిసి సబ్సిడీ అందించే విధానాన్ని చేనేత జౌళి శాఖ డైరెక్టర్ మేడం గారు గతంలో అందించిన మాదిరిగా కాకుండా కూలి పైన 20 శాతం లెక్కించడం ద్వారా ఒక్కో కార్మికునికి ఏ రకంగా వేలాది రూపాయలు నష్ట పోతున్నారో లెక్కలతో సహా ఆయనకు వివరించి వినతిపత్రం అందించడం జరిగింది. అనంతరం ఆయన వినతి పత్రం స్వకరించి సానుకూలంగా స్పందించి సంబంధిత చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వెంటనే సమస్యను తెలియజేసి కార్మికులకు నష్టం జరగకుండా సబ్సిడీని పెంచి తొందరగా అందించే విధంగా చూస్తానని, తొందర్లోనే చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కూడా సిరిసిల్లకు రమ్మని ఉపాధి, అన్ని సమస్యలపై కూడా సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ గారు ఇచ్చిన హామీ ప్రకారం సమస్యలన్నీ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, తీసుకుంటారని నమ్ముతున్నామని తొందరలోనే సబ్సిడీ, ఇతర సమస్యలు పరిష్కారం కాకుండా కార్మికులకు నష్టం జరుగుతే మాత్రం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పవర్లుమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, టెక్స్ టైల్ పార్కు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్, అక్కల శ్రీనివాస్, సుంకటి మహేష్, వేముల రాజశేఖర్, దూడం సంపత్, కందికట్ల శ్రీనివాస్, మేఘ ఆంజనేయులు, మామిడాల శ్రీనివాస్, పులి రమేష్, పోగుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## 7 శనివారముల వ్రతం

**- అర్చకులు రాజేష్ ఆచార్యులు.**



ధర్మవరం జూన్ 17 (నిజం చెపుతాం) పట్టణంలోని శ్రీనివాస నగర్ (గుడ్డి బావి వీధి) లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జూలై 13 వ తేదీ నుండి ఆగస్టు 31 వ తేదీ వరకు ఏడు శనివారంల వ్రతమును నిర్వహిస్తున్నట్లు అర్చకులు రాజేష్ ఆచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జగదీశ్వర ప్రసాద్, జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, చెన్నం శెట్టి రమేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏడు శనివారాల వ్రతం దేవాలయములో సామూహికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల మహిళలు దేవాలయములో అర్చకులకు గాని ఆలయ కమిటీ వారిని సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ వ్రతమును ప్రతి సంవత్సరము నిర్వహించడం జరుగుతుందని, ఈ వ్రతం చేయడం వలన కుటుంబంలోని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. పూజా సమయం ప్రతి శనివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9985245013 కు సంప్రదించవచ్చునని తెలిపారు.

## శ్రీ కోదండ రామాలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు





వినుకొండ రూరల్ జూన్ 17(నిజం చెపుతాం) భక్తి ప్రభత్తులతో, వివిధ కైకేర్యాలతో గత రెండు రోజులుగా వైభవంగా శ్రీ కోదండ రామాలయ ప్రథమ వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. సోమవారం స్వామివారి ఉత్సవ మూర్తులకు కలశస్నపన, మరియు భక్తులచే అభిషేకములు నిర్వహించారు.తదుపరి భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. స్థానిక శాసనసభ్యులు జీ.వి ఆంజనేయులు ఈ అభిషేక, పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేద పండితులు శ్రీ నారాయణం శశాంక్, జయచంద్, మోహనకృష్ణ, ఆలయ అర్చకులు శ్రీ నారాయణం రామమోహన్ ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో జివి ఆంజనేయులుకు స్వాగతం పలుకగా, ఆలయ ఈవో శ్రీ కొల్లి హనుమంతరావు, శివలింగ ప్రసాద్, చైర్మన్ కొల్లిపర సుబ్రహ్మణ్యం సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.రాత్రి స్వామివారికి ఊరేగింపు మరియు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భాగవతుల రవికుమార్, గజవల్లి నాగ పవన్ కుమార్ దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ మరియు వివిధ సత్సంగ సభ్యులు, పట్టణ ప్రముఖులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గంజా,మత్తు మాఫియాలను ఉక్కు పాదంతో అణిచివేస్తాం

- **బాలిక కుటుంబానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది.**
- **బాలిక మృతికి కారకులను కఠినంగా శిక్షిస్తాం.**
- **బాధిత బాలిక కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేస్తాం.**
- **రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఎంపీ,బలరాంనాయక్,ఎంఎల్ఏ రామచంద్రు నాయక్.**



మహబూబా బాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 17, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లక్ష్మ తండా కు చెందిన బాధిత బాలిక కుటుంబాన్ని మంత్రి సీతక్క పరామర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, బాలిక కుటుంబానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని హామి ఇచ్చారు.రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు.రాష్ట్రంలో గంజా,మత్తు మాఫియాలను ఉక్కు పాదంతో అణిచి వేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో ఆగాయి త్యాలు జరగకుండా వాటి మూలలపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, బలరాం నాయక్, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, రామచంద్రనాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## పూర్వ విదార్థుల అపూర్వ సమ్మేళనం



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 17(నిజం చెపుతాం) :కోరుట్ల పట్టణంలోని డిగ్రీ కళాశాలలో 2003-2006 డిగ్రీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటలాడుతూ...పాటలుపాడుతూ ఉల్లాసంగా గడిపారు.అనంతరం తమ బాల్యంలో జరిగిన ఆ పాతమధురాలను నెమరేసుకున్నారు.ఈ కార్యక్రమంలో 2003-2006 డిగ్రీ విద్యార్థులు,ఉపాధ్యాయులు ప్రస్తుత ప్రిన్సిపల్ నీలి వాసవి,వైస్ ప్రిన్సిపల్ బోర్ల నరేష్,అధ్యాపకులు చంద్రశేఖర్,క్యాతం వెంకన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాసర అమ్మ వారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





బాసర, జూన్ 17( నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా చదువుల తల్లి బాసర సరస్వతి అమ్మ వారి క్షేత్రంలో సోమవారం పరమ పూజ్య శ్రీ శ్రీ గురు మావులి ఆధ్వర్యంలో నిర్వహించిన సరస్వతి మాత పూజ సంస్కార్ సమ్మెళన కార్యక్రమనికి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మరియు మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ రావ్ చౌహాన్, పలుగుట్ట మహారాజ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గుమ్మిలేరు వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



ఆలమూరు: జూన్ 17 (నిజం చెపుతాం న్యూస్) ఆలమూరు మండలం గుమ్మిలేరు లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి 36వ వార్షిక కళ్యాణోత్సవం సందర్భంగా ముందుగా స్వామివారికి గ్రామోత్సవం జరిపించారు.